* అందంగాను, మృదువుగాను వాసే కలాలకు *
పెన్ కార్నర్
న్యూ బాత్‌మహల్ హోటల్ ఎదుగుగా
సుల్తాన్‌బజార్, హైదరాబాద్
బంగారుపాళీలకు తిరిగి పాయింట్‌ను చేయడం మా ప్రత్యేకత
ఏజెంట్లు: గోతిక్ పెన్స్
డీలర్స్: పార్కర్, షీఫర్స్, పెలికన్, మౌంట్‌బ్లాంక్, పైలట్ మొదలైనవి అన్నివిధములైన రిపేర్లు చేయబడును.
(Khan & Sons)

Regd. No. H-634
4 పేజీలు: 7 నయా పై.

ఆంధ్రజనత

Andhra Janatha
సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం
Hyderabad

బీడీ సిగరెట్లను కొనువారికి ఉచిత బహుమానము!
బీడీ సిగరెట్ ప్యాకెట్ కొనేటప్పుడు ఉచిత బహుమానమైన మ్యాచ్ ప్యాకెట్‌ను దయచేసి అడిగి తీసుకోండి
10 సిగరెట్ల ప్యాకెట్ ధర 5 అణాలు
20 సిగరెట్ల ప్యాకెట్ ధర 9 అణాలు
బీడీ సిగరెట్లు త్రాగుచూ అదా చేయండి!
(Publicity Arts)

సంపుటి 4 హైదరాబాద్, గురువారం 9-10-1958 సంచిక 100

పాకిస్తాన్‌లో సైనిక పరిపాలన: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బర్తరఫ్

రాజ్యాంగానికి స్వస్తి; పార్లమెంట్, శాసనసభలు రద్దు; రాజకీయ పార్టీలపై నిషేధం

మంత్రివర్గ ప్రతిష్టంభన దృష్ట్యా అధ్యక్షుడు మీర్జా చర్య

రాజకీయ వాదులు అధమాధమ స్థాయికి దిగజారిపోవటం వల్ల దేశం సర్వవిధాలా భ్రష్టమైపోతున్నదని ప్రకటన

కరాచీ, అక్టోబర్ 8

మంత్రి వర్గంలో ఏర్పడిన ప్రతిష్టంభనను పురస్కరించుకొని పాకిస్తాన్ అధ్యక్షుడు ఇస్కిందర్ మీర్జా నిన్న రాత్రి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి దేశం అంతటా సైనిక శాసనాన్ని ప్రకటించారు.

రాజకీయ పార్టీలన్నీ రద్దుకాబడ్డాయి. పాకిస్తాన్ సర్వ సేనాధిపతి జనరల్ మహమ్మద్ అయూబ్‌ఖాన్ సైనిక పరిపాలకుడుగా నియమించబడ్డారు.

పాకిస్తాన్‌లో ఇంతవరకు 9 మంత్రి వర్గాలు ఏర్పడటం రద్దవటం జరిగినది. శ్రీ నూన్ ఏడవ ప్రధాన మంత్రి. ఇంతవరకు ఏర్పడిన తొమ్మిది మంత్రి వర్గాలలో నాల్గు బర్తరఫ్ చేయబడినవి.

మిశ్రమ మంత్రి వర్గంలో నుంచి అరుగురు సభ్యులు రాజీనామా ఇవ్వటం మూలంగా (అధికారాన్ని చేపట్టి అయిదురోజులు గడవకముందే) ప్రభుత్వంలో ఏర్పడిన ప్రతిష్టంభనను పురస్కరించుకొని అధ్యక్షుడు ఈ చర్య తీసుకొన్నారు.

రాజీనామా ఇచ్చిన సభ్యులు అవామీలీగ్‌కు చెందిన వారు. మిశ్రమ మంత్రి వర్గంలో రెండవ పెద్దపార్టీ ఇది.

రాజీనామా కారణాలకు సంబంధించి అవామీలీగ్ కార్యదర్శి షేక్ ముజీబుర్ రహమాన్ ఒక ప్రకటనలో "శాఖలకేటాయింపు" విషయంపై ప్రధాన మంత్రి తన పార్టీలోని ఇద్దరులను ఎదుర్కొన వలసిన పరిస్థితి ఏర్పడిన దని అన్నారు. దీని మూలంగా ఎన్నికలు స్వేచ్ఛగా జరగటానికి ఆటంకాలు ఏర్పడ వచ్చునని. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించ బడే వరకు తన పార్టీ ప్రభుత్వాన్ని బలపరుస్తూనే ఉంటుందనీ ఆయనఅన్నారు.

అయితే, ప్రధాని నూన్ ఈ విషయాన్ని అంగీకరించలేదు.

తన పార్టీలోనే తన ఇబ్బందులను ఎదుర్కొన వలసిన పరిస్థితి ఏర్పడినదనటం సత్యదూరమైన విషయమనీ, వచ్చే ఫిబ్రవరి 15వ తేదీన ఎన్నికలు స్వేచ్ఛగా జరగ గలవనీ ఆయన అన్నారు.

కీలక స్థలాలలో సైనిక కాపలా

రాత్రి 12 గంటలు కొట్టగానే శిరస్త్రాణాలు ధరించిన సైనికులు కీలక స్థానాలన్ని ఆక్రమించుకున్నారు. బర్తరఫ్ చేయబడిన ప్రధాని ఇంటిముందు సైనికులు గాలిలో రైఫిల్‌తో కొన్ని సార్లు కాల్పులు కూడా జరిపారు.

ప్రజలు తెల్లవారి ఎప్పటివలెనే లేచి పనికి అన్ని విభాగ కేంద్రాలలో సైనికులు కావలా కాస్తూ కనిపించారు పాకిస్తాన్ రాజకీయాలలో వచ్చిన ఈ మార్పులు ప్రజలలో మాత్రం ఎలాటి కూర్పును తీసుకురాలేదు.

పాకిస్తాన్ రేడియో ఒక ప్రకటనచేస్తూ దేశంలో ఎక్కడా ఎలాటి అవాంఛనీయమైన సంఘటనలు జరగలేదనీ పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదనీ తెల్పినది.

జనరల్ ఇస్కిందర్ మీర్జాగృహాన్ని పాకిస్తాన్ రేడియో కార్యాలయాన్ని ఇతర కీలక స్థానాలను సైనికులు కాపలా కాస్తున్నారని కూడా రేడియో తెల్పినది.

అధ్యక్షుడు మీర్జా తన ప్రకటనలో ఇలా అన్నారు: "ఇటువంటి చర్యతీసుకొన్నందుకు ఎంతో విచారిస్తున్నాను అయితే దేశక్షేమం దృష్ట్యానూ, ప్రజల శ్రేయస్సు దృష్ట్యానూ ఈ చర్య తీసుకోవటం తప్పనిసరి అయినది.

"దేశభక్తులకు, చట్టాన్ని గౌరవించే వారికి ఎటువంటి భయం లేదు. ఇప్పటి కంటే స్వేచ్ఛగా, సుఖంగా ప్రతిజగరగలదని వారందరికీ హామీ ఇస్తున్నాను.

"రాజకీయజూదర్లకు దొంగవ్యాపారస్తులకు, బ్లాక్‌మార్కెటీర్లు, నిల్వదార్లకు మట్టుపు ఆటువంటి అవకాశంలేదు వారి కార్యక్రమాలన్ని తీవ్రంగా నిరోధించ బడతాయి

"ఇక దేశద్రోహపు మాటలంటారా చేతనైతే వారు దేశం విడిచి పారిపోవటం మంచిది."

అధ్యక్షుడు తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

మీర్జా ప్రకటన వివరాలు

"గత రెండేళ్ళుగా చూస్తున్నాను దేశంలో పదవులకై కొట్లాట పెచ్చు పెరిగి పోయినది. అవినీతికి హద్దులేదు కష్టించి పని చేసే దేశభక్తులైన అమాయక ప్రజానీకాన్ని సిగ్గు విడిచి దోచుకోవటం జరుగుతున్నది మానమర్యాదలన్నీ పూర్తిగా అంతరించి పోయాయి. రాజకీయ ప్రయోజనాలకోసం చివరికి ఇస్లామ్‌ను కూడా రచ్చకీడ్చి అపవిత్రం చేయటం జరుగుతున్నది. నీతిబాహ్యమైన ఈపనులన్నిటిని ఎంతో బాధతో, ఆందోళనతో గత రెండేళ్ళనుంచి అవలోకిస్తున్నాను పెద్ద మనుష్యులైనవారు కొందరు లేక

(మిగతా 4వ పేజీలో)

విమర్శలు చేయరాదని పత్రికలకు హుకుం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

మళ్ళీ ఉత్తర్వులు జారీచేసే వరకు పాకిస్తాన్‌లో ఏ పత్రికకూడా సైనిక శాసనం నెలకొల్పటాన్ని గురించి కాని, అధ్యక్షుడు మీర్జా జారీచేసిన ఉత్తర్వులను గురించి కాని ఎలాటి విమర్శలు, వ్యాఖ్యానాలు చేయరాదని ప్రధాన సైనిక శాసనాధికారి జనరల్ అయూబ్‌ఖాన్ నేడు ఉత్తర్వులు జారీ చేశారని, పాకిస్తాన్ ప్రెస్ పత్రిక నేడు వ్రాసినది.

భారత విలేఖరులకు టెలిఫోన్ సౌకర్యం రద్దు

కరాచీ, అక్టోబర్ 8

కరాచీలోని భారత పత్రికా విలేఖరులకు టెలిఫోన్ సౌకర్యాలు లభించవని అధికారులు ఈ రోజున వారికి తెలియచేశారు.

టెలిగ్రాఫ్ కార్యాలయాలలో పని రద్దీ ఎక్కువ ఉన్న కారణాన టెలిగ్రాములు వెళ్ళటంలో ఆలస్యం జరగవచ్చునని విదేశ పత్రికా విలేఖరులకు తెలియచేయటం జరిగినది.

ఒక ప్రయాణీకుని కథనం

అహమదాబాద్: పాకిస్తాన్‌లో సైనిక శాసనం ప్రకటించ బడిన 24 గంటలలోగానే ఇక్కడికి వచ్చిన ఒక ప్రయాణీకుడు తాను చూచిన సంఘటనలను ఇలా వివరించారు: "విమానాశ్రయం నలువైపులా సైనికులు కావలా కాస్తున్నారు. ప్రయాణీకులను మాత్రమే విమానాశ్రయంలోకి వెళ్ళనిస్తున్నారు. కరాచీ పట్టణం నుంచి విమానాశ్రయానికి వెళ్ళే మోటారులను సైనికుల కావలామధ్య తీసుకొనివెడుతున్నారు. మాకు తెలిసినంత వరకు కరాచీలో ఎలాటి సంఘటనలు జరగలేదు, అందరి నోరులూ కట్టివేయబడినట్టుగా" ఉంది.

మా తగ్గింపు అమ్మకం
వల్ల పూర్తిగా లాభం పొందండి
కనీ వినీ ఎరుగనంత ధరలు తగ్గించ బడినవి
అందమైన చీరలు సూటింగ్స్‌ల
సరికొత్తసరుకు మీకోసం వేచిఉంది. నేడే మీకు నచ్చినవాటిని ఎన్నుకోండి
ఫ్యాషన్స్
పార్క్‌లేన్ (ఫోన్: 6258)
సికిందరాబాద్
(A.A)

హైదరాబాద్ నగర అభివృద్ధికి కార్పొరేషన్ తలపెట్టిన బృహత్పథకానికి గత మంగళవారం నాడు రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

సైనిక విప్లవం తప్పదు మరేమీ కాదు

ఢిల్లీ రాజకీయ వర్గాల వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

పాకిస్తాన్‌లో కొత్తగా వచ్చిన మార్పులు రాజకీయ పాదులుగా మారిన ప్రభుత్వోద్యోగులు సైన్యం సహాయంతో తీసుకు వచ్చిన విప్లవం తప్ప మరేమీకాదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు వ్యాఖ్యానించారు.

రాజ్యాంగమే రద్దుచేయబడింది గనుక మాత్రమే ప్రభుత్వాన్ని గుర్తించే ప్రభుత్వాలన్నీ, తమకు కావలసినట్లుఅధ్యక్షుడికి మళ్ళీ కొత్త గా అధికార పత్రాలు సమర్పించుకో వలసినదిగా ఆదేశించవలసి ఉంటుందని వీరు అభిప్రాయపడినారు.

నేడు ఢిల్లీకి చేరిన పాకిస్తాన్ పత్రికలలో లోపలి పేజీలలో నూన్ మంత్రి వర్గం శాఖల విభజనకు సంబంధించిన వివరాలు సుదీర్ఘంగా ప్రచురించబడి ఉండగా, మొదటి పేజీలో మాత్రం అధ్యక్షుడు మీర్జా ప్రకటన, అయూబ్‌ఖాన్ ఉత్తర్వులు ప్రచురింపబడినాయి. దీనిని బట్టిచూస్తే ఒక వంక నూన్ మంత్రుల శాఖల విభజనపై అధికార ప్రకటనను రద్దు వస్తూఉంటే, అదేసమయంలో అధ్యక్షుడు మీర్జా తన సలహాదారులతోకలిసి రాజ్యాంగాన్ని రద్దుచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేస్తూ తాను చేయదలచిన ప్రకటనను సిద్ధపరుస్తూ ఉన్నారని స్పష్టమవుతుంది.

శ్రీ సి.సి. దేశాయ్ అభిప్రాయం

ఇటీవలి వరకు పాకిస్తాన్‌లో భారత హైకమీషనర్‌గాఉన్న శ్రీ సి.సి. దేశాయ్ పాకిస్తాన్‌లో జరిగిన సంఘటనల గురించి ప్రశ్నించగా వాటిని రాజకీయ సైనిక తిరుగుబాటు అని అనవచ్చునన్నారు.

భారత, పాకిస్తాన్ దేశాల సంబంధాలపై ఈ మార్పు ప్రభావం ఎలా ఉంటుందని ప్రశ్నించగా శ్రీ దేశాయ్ ఉభయదేశాల సంబంధాలు ఇప్పుడున్న దానికన్నా బాగుపడటంకాని, మరింత చెడిపోవటం కాని ఏదీ జరగదని అన్నారు.

ప్రపంచ దేశాల ఆర్థిక మంత్రులు ఆశ్చర్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

భారత రాజధానిలో జరుగుతున్న అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు సమావేశంలో పాల్గొంటున్న వివిధ దేశాల ఆర్థిక మంత్రులు పాకిస్తాన్‌లో వచ్చిన మార్పులను విని నివ్వెరపోయారు.

ఈ రోజున ప్రతినిధి నోట విన్నా

(మిగతా 4వ పేజీలో)

బెనారస్ విద్యార్థులపై లాఠీల ప్రయోగం

12 మందికి గాయాలు

వారణాసి, అక్టోబర్ 8

బెనారస్ విశ్వవిద్యాలయంలో ఈ రోజున వైస్ ఛాన్సెలర్‌ను విశ్వవిద్యాలయంలోకి వెళ్ళకుండా పికెటింగ్ చేసినందుకు 16 మంది విద్యార్థులు అరెస్టు చేయబడినారు. గేటు ముందు ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ప్రయోగం చేశారు.

ఈ పికెటింగ్ ఈనాటికి కూడా గత 16 రోజులుగా సాగుతున్నదే. విశ్వవిద్యాలయాన్ని వేటి నుంచి నిరవధికంగా మూసివేసినట్టు ప్రభుత్వం నిన్న అధికారికంగా ప్రకటించినది. అయినా విద్యార్థులు పికెటింగ్ మానలేదు. విద్యార్థుల ప్రతినిధి ఒకరు తెలిపిన దానిని బట్టి ఈ లాఠీ ప్రయోగంలో 12 మందిగాయపడినట్టు, అందులో అర్గురు తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తున్నది. అధికారికంగా ఈ సంఖ్యలు ధృవపరచబడలేదు. ఇప్పుడు యూనివర్శిటీ ఆవరణలో 144 వ సెక్షన్ అమలు పరచబడింది.

గుంటూరు జిల్లాలో ఆహార పరిస్థితి

ఆందోళన అనవసరమని కలెక్టర్ ప్రకటన

గుంటూరు, అక్టోబర్ 8

టోకు, చిల్లర వ్యాపారస్తుల వద్ద ప్రస్తుతం ఉన్న బియ్యం నిల్వలు మరో 15 రోజుల వరకు సరిపోగలవు, గనక ఆహార పరిస్థితిని గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని గుంటూరు జిల్లా కలెక్టర్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. బియ్యం మిల్లుల మూసివేత కారణంగా ఏర్పడిన పరిస్థితిని సమీక్షిస్తూ కలెక్టర్ మునిసిపల్ కౌన్సిల్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ సహకారంతో గుంటూరు, మంగళగిరి పట్టణాలకు నెల రోజుల వరకు సరిపోయే ధాన్యాన్ని తాము సేకరించ తలపెట్టామని ఆయన అన్నారు.

తెనాలి, రేపల్లె డెల్టా ప్రాంతాలలో పర్యటించి కలెక్టర్ నిన్న సాయంకాలం తిరిగి వచ్చారు. మిల్లులు మూసివేసినప్పటికీ బియ్యం ధరలు అంతగా పెరగలేదని అన్నారు.

కొత్తగూడెంలో సాయుధ పోలీసు బందోబస్తు

కొత్తగూడెం, అక్టోబర్ 8

రెండు పోటీ కార్మికసంఘాల మధ్య నిన్న టి దినం కొట్లాట జరిగిన కారణంగా ఖమ్మం నుంచి నేడు సాయుధ పోలీసులను పిలిపించి, రామపరం వద్ద యూనివర్శిటీ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఐ.ఎన్.టి.యు.సి, ఎ.ఐ.టి.యు.సి కార్మిక సంఘాలకు చెందిన కార్మికుల మధ్య నిన్న కొట్లాట జరగగా, కమ్యూనిస్టు వంశీ కార్యదర్శి శ్రీ కె. ఎస్. దాస్ గాయపడ్డారు ఈ సందర్భంలో పోలీసులు ఐ.ఎన్.టి.యు.సి కార్మికులు నలుగురిని అరెస్టుచేశారు.

శ్రీ దాస్ స్థితి ఆందోళన కరంగా ఉన్నదని కమ్యూనిస్టు పార్టీ ప్రకటించినది.

ఉభయ కార్మిక సంఘాలకు మధ్య వైరుధ్యాలు నిర్మూలించటానికి కారణం. ఇటీవల జరిగిన సహకారసంఘం ఎన్నికలు. గత అక్టోబర్ నాలుగవ తేదీన రామవరం ప్రాంతంలో జరిగిన గలాటాలో నలుగురు గాయపడినారు. పోలీసులు విచారణ జరపటానికిరాగా తిరిగి అల్లరి ప్రారంభమైనది. ఉభయకక్షులకు చెందిన కార్మికులకు మధ్య మాటా మాటా పెరిగి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినది. గనులలో పని స్తంభించినది. సాయుధ పోలీసులు రావటంతో పరిస్థితి అదుపులోకి వచ్చినదనీ, కార్మికులు పనులలోకి వెడుతున్నారనీ వార్తలు చేరినవి.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, అక్టోబర్ 8

ప్రారంభ ధర	33-13
ముగింపు ధర	33-22

ప్రాచీన సాంస్కృతిక సంప్రదాయాలను విడనాడరాదు

ఇండియా-1958 ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

పారిశ్రామికీకరణ ద్వారా భౌతిక సమృద్ధిని సాధించటానికి ఒక వంక ప్రయత్నం చేస్తూనే భారతదేశం శతాబ్దాలుగా అనేక కష్టాలను, తుఫానులను ఎదుర్కొనటానికి శక్తినిచ్చి తన ప్రాచీన సాంస్కృతిక సంప్రదాయాలలో కొన్నింటినైనా అట్టిపెట్టుకోగలదని ప్రధాని నెహ్రూ నేడు ఆశాభావాన్ని ప్రకటించారు.

ఇండియా-1958 అన్న జాతీయ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తున్న ప్రధాని నెహ్రూ యిలా ప్రశ్నించారు:

"మనం అపరిమిత తలపెట్టిన పారిశ్రామికీకరణ మార్గం కోసం మనం మన సర్వస్వాన్ని కోల్పోవలసి ఉంటుందా లేక గతంలో భారత దేశానికి కొన్నిత్యాగాన్ని సంపాదించి పెట్టిన అంశాలను కొన్నిటినైనా కాపాడుకో గల్గుతామా?"

ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఇలా అన్నారు: "సమాధానం నాకు తెలియదు బహుశా ఎవ్వరికీ తెలియక పోవచ్చు కాని నాకొక్క ఆశ మాత్రం ఉన్నది. సైన్స్ పెక్కాలజీల అన్వేషణలోపడి పరుగెడుతున్నప్పటికీ మనం పూర్తి శక్తిని విని యోగించి పక్కాగా చిత్తంతోను, పట్టుదలతోను ఈ అన్వేషణను కొనసాగించాలి కాని అదే సమయంలో మనం మరవకూడదు కూడదనా అమూల్యాలు కూడా కొన్నున్నాయి, అవి కూడా అధికే ప్రాముఖ్యతగలవి."

ఈ ప్రపంచవాసికి హాజరైన ముఖులతో ప్రస్తుతం భారత రాజధానిలో జరుగుతున్న నిధి-బ్యాంకు సమావేశాలకు వచ్చిన వివిధ దేశాల ప్రతినిధులు కూడా ఉన్నారు.

భారత దేశం ప్రస్తుత చరిత్రాన్ని ఈ నాల్గుగోడల మధ్య బంధించి పెట్టటం ఎలాసాధ్యమవుతుందని నేను ఆలోచిస్తున్నాను అని అంటూ ప్రధాని నెహ్రూ తమ ప్రసంగాన్ని ప్రారంభించారు 'ఈ ప్రదర్శనం జరగుతున్నదని దీనికి ఇండియా-1958 అని పేరు పెట్టారని తెలిసినప్పుడే నాకీ ఆలోచన కల్గినది. 1953 లో భారత దేశం స్వరూపం ఎలాఉన్నదో ఇంత చిన్న ప్రదేశంలో చూపించటానికి సాహసించి ఈ పేరు పెట్టిన వారు కొంత దురహంకారానికి లోనయ్యారన్న అభిప్రాయం కూడా నాకు కల్గినది."

కాని భవిష్యత్తులో సాధించవలసిన కన్న లక్ష్యాలను, ఆశయాలను సూచించటానికిగాను చేసిన ప్రయత్నం గనక కిని నిని నమర్థించ వచ్చునని ఆయన అన్నారు. ఈ ప్రదర్శనాన్ని తామింకా చూడలేదు గాని, భారత దేశంలో ఈ నాడు వివిధ రంగాలలో పేలాడుతున్న ప్రజలు జరుపుతున్న ప్రయోగాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల్ని తెలియజేయగల్గుకుందనుకుంటున్నానని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్ రాజకీయ మహాసభలో ముసలం

పాకిస్తాన్ ప్రాపకంతో ఆర్భాటం సాగిస్తున్న కీలుబొమ్మ సంస్థ

శ్రీనగర్, అక్టోబర్ 8

పాకిస్తాన్ వైపు మొగ్గుచూపే జమ్మూ కాశ్మీర్ పొలిటికల్ కాన్ఫరెన్సు మాజీ అధ్యక్షుడు మౌల్వీ అబ్దుల్ హమీద్ తన అనుచరులతో సహా పార్టీనుంచి రాజీనామా చేశారు.

పార్టీకి పాకిస్తాన్ ధనం

పాకిస్తాన్‌లో అధికారంలో ఉన్న [illegible] వారు చెప్పిన విషయాలను తూ. చా. తప్పకుండా వ్యవహరించే ఒక ముఖ్యమైన పొలిటికల్ కాన్ఫరెన్సును ఆయన సమర్థించారు. పొలిటికల్ కాన్ఫరెన్స్ కాశ్మీర్ ప్రజల అందదండలకు ఎదురు చూడదనీ, ప్రజలను పాక్ ప్రభుత్వాన్ని కూడా మోసం చేయటానికి గాను "కాశ్మీర్ పాకిస్తాన్‌లో లీనంకావాలి" అని నినాదాలు చేస్తుంటారనీ, పాకిస్తాన్‌లో అధికారంలో ఉన్నవారు కొద్దిమంది వ్యక్తులు మాత్రమే గల ఈ కీలుబొమ్మ సంస్థ పాకిస్తాన్ కిడ్డు దన్నంతిచ్చి పోషిస్తున్నారనీ ఆయన ప్రకటించారు.

దాగని సత్యం

భారత దేశంలో కాశ్మీర్ అంతర్భాగమన్న విషయాన్ని తాను స్పష్టంగా దృఢంగా విశ్వసిస్తున్నానని 1947 లో జరిగిన ఈ విలీనీకరణను గుర్తించకపోవటం చరిత్రను విస్మరించటమే నని ఆయన ఉద్ఘాటించారు.

కళ్లు తెరచి చూడండి

కళ్లు తెరచి, వాస్తవాన్ని గమనించాలనీ, కాశ్మీర్ ప్రజల శ్రేయస్సుకు అవకాశం తలపెట్టవద్దనీ ఆయన పాకిస్తాన్ సరిహద్దు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

గమనిక: మాదగ్గరకొనుక్కుంటారులేవు
ESTD 1914
అన్నిగ్రామాల కొత్తరకములు చేనేత చీరలు
నీలకంఠంనర్సిములు
చేనేత బట్టల దుకాణం
సుల్తాన్ బజారు (ఫోన్: 4907) హైదరాబాద్ ఆంధ్ర

విశ్వావసు నామ సంవత్సరం

గురువారం, అక్టోబర్ 9, 1958
భాద్రపద బహుళ పంచమి
పగటి వం॥ 10-58
మఘ తె॥ 8 44.
వర్జ్యం సా॥ 4-9 మొ॥ 5-41 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4808
మేనేజ్‌మెంట్ 4950

గురువారం, అక్టోబర్ 9, 1958

పట్టణాల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయటానికి సంబంధించిన బృహత్పథకానికి రాష్ట్రగవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ మొన్న మంగళవారం నాడు ప్రారంభోత్సవం చేశారు. నగరం అడ్డదిడ్డంగా పెరగకుండా చూడటం, దాని అభివృద్ధి క్రమబద్ధంగా ఉండేట్టు చూడటం ఈ పథకం యొక్క ముఖ్యోద్దేశం. ఇండియాలోని అందమైన పెద్ద నగరాలలో ఒకటిగా హైదరాబాద్ ప్రసిద్ధి గాంచినది. కాని గడచిన 10, 15 సంవత్సరాలలో జనాభా పెరుగుతున్నకొద్దీ నగరం తీరూతెన్నూ లేకుండా పెరిగిపోతున్నది. ఎక్కడ పడితే అక్కడ కొత్త ఇళ్ళు కట్టేస్తున్నారు. ఆ తర్వాత సౌకర్యాలు లేవని గోల చేయటం జరుగుతున్నది. ఇంతే గాక, నగర సౌందర్యం కూడా దెబ్బతింటున్నది. ప్రస్తుత లోపాలను సరిదిద్దటానికే గాక, రాబోయే పంద సంవత్సరాలలో నగరాభివృద్ధికి గల అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, వాటి కనుగుణ్యంగా భావి అభివృద్ధి ఏ మార్గాలలో జరగాలో నిర్ణయించటం జరుగుతుందని చీఫ్ టౌన్ ప్లానర్ శ్రీ ఫియాజుద్దీన్ తెలియజేశారు. పథకాన్ని రూపొందించటానికి తొలి చర్యగా నగరం, దాని జనాభా, దాని అవసరాలు మున్నగు వాటిపై సర్వే జరుపుతున్నారు. ఈ సర్వే నిమిత్తం 50 లక్షల రూపాయలను కేటాయించటం జరిగింది. సర్వే పూర్తయిన తర్వాత నగరాభివృద్ధి పథకం రూపొందుతుంది.

అయితే, ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు గారు అన్నట్లు, ప్రజా సహకారం లేనిదే అధికారులు ఎట్టి పథకాన్నీ అమలు జరప జాలరు. నగరాభివృద్ధి అన్నది ముఖ్యంగా పౌరులకు సంబంధించిన విషయం. తమ పరిసరాలు మరింత మనోహరంగా ఉండేట్టు చూసుకోవాలన్న కాంక్ష, అందుకు కృషి చేయాలన్న పట్టుదల వారికి కలిగిన నాడు, సమాజాభివృద్ధి కుంఠితాలలో పలే. నగరంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల పరాభాలతో కరవేరంగా నిర్వహింపబడగలవు. నిజానికి, గ్రామీణ ప్రాంతాలలోకంటే నగరంలో ఇట్టి కృషికి ఎక్కువ అవకాశాలు ఉన్నవి. అయితే, ఈ విషయంలో ప్రజలకు చొరవగల నాయకత్వం, ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం.

సర్వాంగశోభితమైన నగరంగా రాజధానిని అభివృద్ధి చేయటానికి ఒక బృహత్పథకాన్ని తలపెట్టినందుకు ఎంతగానో హర్షిస్తున్న రాష్ట్ర ప్రజలు, పట్టణాలకు కూడా ఇటువంటి పథకాలను తలపెట్టినట్లయితే ఇంకా ఎన్నో రెట్లు సంతోషిస్తారు. అర్థికాభివృద్ధి, కృషి ఫలిస్తున్న కొద్దీ గ్రామాలు పట్టణాలుగాను, పట్టణాలు నగరాలుగాను అభివృద్ధి చెందుతున్నవి. కాని ఈ అభివృద్ధి క్రమబద్ధంగా జరగటంలేదు. ప్రాథమిక సౌకర్యాలకు సైతం నోచుకోని పట్టణాలు మన రాష్ట్రంలో అనేకం ఉన్నవి. వీటి గురించి కూడా శ్రద్ధ వహించటం అవసరం.

అరబ్ రిపబ్లిక్ కేంద్ర మంత్రి మండలి

అధ్యక్షుడు నాసర్ ప్రకటన

కైరో, అక్టోబర్ 8

ఐక్య అరబ్ రిపబ్లిక్ కేంద్ర మంత్రి మండలి సభ్యుల జాబితాను అధ్యక్షుడు నాసర్ నేడు ప్రకటించారు.

కేంద్ర మంత్రి మండలిలో 21 మంది సభ్యులున్నారు. వీరిలో 7 మంది సిరియాకు చెందిన వారు. రిపబ్లిక్ ఉపాధ్యక్షుల పేర్లివి: మార్షల్ అబ్దుల్ హకీం అమీర్, శ్రీ అతా హెలారాన్, శ్రీ అబ్దుల్ లతీఫ్ బోగ్దాది. వైస్ ముగ్గురు వెనుకటి నుంచి ఉపాధ్యక్షులుగా పని చేశారు, అయితే పూర్వం వాణిజ్య ఉపాధ్యక్షుడుగా పని చేసిన శ్రీ సబ్రీ ఎల్ అస్సాలి పేరు మాత్రం జాబితానుంచి తొలగించబడింది.

1954 వ సంవత్సరంలో సిరియాను ఇరాక్ లో కలిపివేయటానికి కుట్ర చేశాడని బాగ్దాద్ విచారణలో ఆరోపణలు ఎరిగినందువల్ల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయన వాస్తవమేమిటో బయట పెట్టేందుకు కమిటీ విచారణ జరపటానికి వీలుగా తాను రాజీనామా చేశానని శ్రీ అస్సాలి అన్నారు

సిరియా, ఈజిప్టు ప్రాంతాలకు ప్రభుత్వ కాన్సిల్లు కూడా నేడు ప్రకటించబడినవి,

రెండు అమెరికన్ పెట్రోల్ కంపెనీల లైసెన్సులు రద్దు

అరబ్ రిపబ్లిక్ చర్య

డెమాస్కస్, అక్టోబర్ 8

సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ఈ రోజున సిరియాలోని రెండు అమెరికన్ పెట్రోల్ కంపెనీల (అమెరికన్ మెక్‌హాల్ ప్రాస్పెక్టింగ్ కంపెనీ, సిరియన్ అరేబియన్ ఆయిల్ కంపెనీ) లైసెన్సులను రద్దుచేసి సిరియాలో ఇక మీద అవి పనిచేయరాదని నిషేధించినది

రెండు కంపెనీలకు సంబంధించిన బ్యాంక్ డిపాజిట్లు 'దిగ్బంధం' చేయబడినట్టు కూడా ప్రకటించినది. పైన రెండు కంపెనీలు అనేకసార్లు హద్దుదాటి ప్రవర్తించటంవల్ల ఈ చర్య గైకొనబడినట్టు వాణిజ్య, ఆర్థికశాఖ మంత్రి ప్రకటించారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా అధ్యక్షుని పర్యటన

మాస్కో, అక్టోబర్ 8

ఆఫ్ఘనిస్తాన్‌లో అధికార పర్యటనను ముగించుకొని రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ నేడు తిరిగి వచ్చారు.

ప్రపంచ రాజకీయాలను గూర్చి ఇష్టాగోష్ఠి ఉన్నతాధికారులతో అధ్యక్షుడు చర్చలు జరిపారని, పెక్కు విషయాలపై ఉభయదేశాల ప్రతినిధులు ఒకేవిధంగా ఉన్నారనీ "టాస్" వార్తాసంస్థ ప్రకటించినది. బ్రెజ్నేవ్ పర్యటన సందర్భంగా విడుదల చేయబడిన సంయుక్త ప్రకటనను "టాస్" ప్రచురించినది. శ్రీ బ్రెజ్నేవ్ పర్యటన ఫలితంగా ఉభయదేశాల స్నేహ సంబంధాలు మరింత దృఢతరమైనవనీ, మధ్య ప్రాచ్యంలోనూ, ప్రపంచంలో సుస్థిరశాంతి నెలకొనటానికి ఈ పర్యటన ఉపకరించగలదనీ సంయుక్త ప్రకటనలో పేర్కొనబడినది

సంయుక్త ప్రకటనపై అధ్యక్షుడు బ్రెజ్నేవ్, ఆఫ్ఘనిస్తాన్ రాజు మహమ్మద్ జహీర్ షాలు సంతకాలు చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 8

హైదరాబాద్ బాడ్మింటన్ హాల్ ఆఫ్ ఫేమ్ వార్షిక సమావేశం అక్టోబర్ 12వ తేదీ ఉదయం 10-30 గంటలకు నారాయణగూడాలోని వై. ఎం. సి. ఎ. భవనంలో జరుగును.

శ్రీ కాళోజీ సన్మాన సభ

కరీంనగర్, సెప్టెంబర్ 28

తెలంగాణా ఉపాధ్యాయ నియోజక వర్గం మండలి సభ్యుడు, ప్రముఖ కవి, ఎన్నికైన శ్రీ కాళోజీ నారాయణరావు గారి గౌరవార్థం సెప్టెంబర్ 28వ తేదీన కరీంనగర్‌లో జిల్లా ఉపాధ్యాయ సంఘం యాజమాన్యాన ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ప్రభుత్వోపాధ్యాయ సంఘాధ్యక్షులైన శ్రీ వి. పి. రాఘవాచారిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ కాళోజీ ప్రసంగిస్తూ నేటి ప్రజల దృక్పథాన్ని గూర్చి, ప్రజాస్వామ్యంలో ఈ దృక్పథం లోపించిన సూర్యులను గూర్చి నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల గురుతర పాత్రను గూర్చి వివరించారు. భావి పౌరులను తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని అన్నారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ సంఘం ఈ విషయాలలో శ్రద్ధ తీసుకుంటున్నదని ఆయన అన్నారు.

కార్యదర్శి కృతజ్ఞతలతో సభ సమాప్తమైంది.

తరువాత జరిగిన ఎన్నికలలో ఈ క్రిందివారు సంఘ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీ డి. రాజన్న, ఉపాధ్యక్షులు శ్రీ రాధాకిషన్, కార్యదర్శి శ్రీ వి. కృష్ణమాచార్య, సహాయ కార్యదర్శి శ్రీ బాలకిషన్ రావు, వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ గిరిధర్ సింగ్, కోశాధికారి శ్రీ సంజీవరావుగారలు,

ప్రమోషన్ల విషయంలో ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తరువు అసంతృప్తికరంగా ఉన్నదని సభవారు తెలుపుతూ, దానిలో చేయవలసిన మార్పులను సూచించారు.

సంఘాధ్యక్షుల పర్యటన

ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ రాఘవాచారిగారు ఈ నెల 26,27,28 తేదీలలో హుజూరాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ తాలూకాలలో పర్యటించి ఉపాధ్యాయుల సమావేశాలలో పాల్గొన్నారు.

కర్నూలులో మద్యనిషేధ వారోత్సవాలు

హైదరాబాద్, అక్టోబర్ 7

అక్టోబరు 2వ తేదీ ఉ. 8 గంటలకు స్కూళ్లు, కాలేజ్లు, బడిపిల్లల ఊరేగింపులో కర్నూల్లో మద్యనిషేధ వారోత్సవాలు శ్రీకారంభమైనవి. ప్రాగుడు దురభ్యాసమని సూచించే అట్టలు, నినాదాలు, ఊరేగింపులో ప్రదర్శింపబడినవి. ఊరేగింపులో వెంట, వివిధశాఖల కార్యక్రమాలను తెలియపరుస్తూ అలంకరించబడిన 12 మోటారు ట్రక్కులు ప్రదర్శించబడినవి.

సాయంగంటలకునిరాశాల, పాలశీంధరం శాటిబెజ్జం కేంద్రం, మొదలగునవి కలుపదర్శనానికి తుంగభద్ర ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టరు శ్రీ వై. విశ్వరెడ్డి ఐ. ఎ. యస్, గారు ప్రారంభోత్సవం చేశారు, బహిరంగసభకు అధ్యక్షత వహించిన శ్రీ విశ్వరెడ్డిగారు ప్రాగుడు దురభ్యాసాన్ని గురించి క్లుప్తముగా వివరించి, కాపుసారావద్దని ఆణచివేసి, మద్యనిషేధం జయప్రదంగా అమలు జరుపవలసిందని ఆయన ప్రజలకు, అధికార్లకూ విజ్ఞప్తిచేశారు. సభానంతరం కర్నూరుబ్బాకుచెందిన బుర్రకథ దళం వారు త్రాగుడు దుష్ఫలితాలను వివరించే బుర్రకథచెప్పారు. వేలాది ప్రజలు హాజరయ్యారు.

టైయిన్ క్రింద పడి ముగ్గురి దుర్మరణం

సూరత్, అక్టోబర్ 7

ఇక్కడికి 5 మైళ్ళ దూరంలో ఉత్తరాన్ స్టేషన్‌కు సమీపంగా గతఆదివారం రాత్రి ఒక గుడ్సు టైయిన్ కింద పడి ముగ్గురు (ఒక స్త్రీతోసహా) చనిపోయారు. నాల్గవ వ్యక్తికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

ఐదుగురు వ్యక్తులు కలిసి ఆ రోజు రాత్రి రైలు పట్టాలుమధ్య సూరత్ వైపు నడిచి వెళుతున్నారట. వెనక టైయిన్ వస్తున్నజాడ అది బాగా దగ్గరకు వచ్చిన తర్వాతగాని ఎవరికీ తెలియలేదు. ముగ్గురు వెంటనే చనిపోయారు. గాయాలు తగిలిన నాల్గవ వ్యక్తి హాస్పటల్ చేర్చబడ్డాడు.

వారితోపాటు కలిసి వస్తున్న ఆయిదవ వ్యక్తి కొంచెం దూరంలో ఉండటంవల్ల పట్టాలనుంచి తప్పుకొని బతికి బైట పడ్డాడు

అమ్మకాలపన్నుల అప్పీళ్ల ట్రిబ్యునల్

హైదరాబాద్, అక్టోబరు 8

అమ్మకాలపన్నుల డిప్యూటీ కమిషనర్ శ్రీ శంకర్‌జీ శలవుపై వెళ్ళిన శ్రీ పి. యస్. నారాయణరావుస్థానే అమ్మకాలపన్నుల అప్పీళ్ళ ట్రిబ్యునల్ సభ్యులుగా నియమించబడినారు.

స్త్రీలను చంపుతున్న వింత జంతువు

కాల్చివేత

మన్మాడ్, అక్టోబర్ 7

కసారాఘాట్స్ అడవులలో తిరుగాడుతూ, ఎనిమిది మంది స్త్రీలను విచిత్రంగా అపహరించి చంపివేసిన "వింత జంతువు" నేటి రాత్రి చంపివేయబడినదని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇగత్‌పురం సమీపగ్రామమైన దియోగాన్ నుంచి ఒక స్త్రీని ఎత్తుకొని పోతుండగా ఈ జంతువు కాల్చివేయబడినది, ఇది చిరుతపులి గాని, పెద్దపులిగాని కాదట. అయితే అసలు ఇది ఏ జంతువో తెలియరాలేదు.

ఇంతకుముందు ఈజంతువు రాత్రిపూట మాత్రమే తన పని పూర్తిచేసుకొని పోతున్నదనీ, గ్రామీణ గృహాలలో చొరబడి విచిత్రంగా స్త్రీలను ఎత్తుకొనిపోయి చంపివేస్తున్నదనీ, ఇది మహావేగంతో పరుగెత్తగలదనీ వార్తలువచ్చాయి.

సాయుధ పోలీసులు, సైనికులు గత కొద్దిరోజులుగా ఈ జంతువుకోసం గాలిస్తున్నారు.

ప్రజా శ్రేయస్సుకే పరిపాలనా యంత్రాంగం

బీహార్ గవర్నర్ ఉద్ఘాటన

హైదరాబాదు, అక్టోబరు 7

మన జాతీయ జీవనానికి సంబంధించిన యథార్థ ప్రజా స్వామిక వ్యవస్థ అయిన పాలనా యంత్రాంగ సంఘానికి అన్ని విధాలా సాయ పడేదిగా ఉండాలని బీహార్ గవర్నర్ డా॥ జాకీర్ హుసేన్ నిన్నటి సాయంత్రం యిక్కడ పరిపాలనా శోధన కళాశాలలో జరిగిన సమావేశంలో ఉద్ఘాటించారు. పై సమావేశానికి ఆ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అందరూ హాజరైనారు,

డా॥ జాకీర్ హుసేన్ కొద్ది రోజుల పాటు హైదరాబాదులో ఉండటానికి వచ్చారు. నిన్నటి రోజున వారు, "ప్రజా పాలనకు సంబంధించిన కొన్ని విశేషాలు" అన్న విషయం మీద ప్రసంగించారు.

"భారత ప్రభుత్వాభివృద్ధి పథకాలు సానుభూతితోను, కావలసినంతతోను, సమర్థతతోను, దోషరహితంగాను జరుపబడే పరిపాలన మీద ఆధారపడి ఉన్నాయి, పరిపాలనలో ఆ విధమైన పరిణతి విజ్ఞానానికి సంబంధించిన సాధారణ విషయాలన్నీ గ్రహించిన మీదటనే సిద్ధిస్తుంది" అని కూడా డా॥ జాకీర్ హుసేన్ ఆ సందర్భంలో వెల్లడి చేశారు. డా॥ హుసేన్ యింకా యిలా అన్నారు:

"మన విశ్వవిద్యాలయాలు తయారు చేసే పట్ట భద్రులకు మొదటి సంవత్సరం సాధారణమైన శాస్త్రీయ, రసజ్ఞాన పూర్వక నైతిక విజ్ఞానాన్ని కల్గించి ఆ వైపు యేదో ఒక రంగంలో ప్రత్యేక శిక్షణ నిచ్చినట్లయితే ఆ విద్యార్థికి, తన అభిప్రాయానికి భిన్నంగా ఉన్న దృక్పథాలను కూడా అర్థంచేసుకునే శక్తి లభిస్తుంది."

"ఏదోఒకటి జరగనీ అన్నపురాతనాభిప్రాయం మారి, సామ్యవాద వ్యవస్థా నిర్మాణాశయంతో శేషోరాజ్యస్థాపన జరపవలసినదనే నూతనాభిప్రాయం కలిగిన యీ రోజుల్లో పాలనా విధానం అతి విస్తృత మయింది. పూర్వం శాంతిభద్రతలు కాపాడటమే ప్రధానాశయంగా పాలనా విధానం జరుగుతూ ఉండేది, ఇప్పుడో, అది బహుముఖంగా వ్యాపించింది పరిపాలకుని బాధ్యతలు యీనాడు సాంఘిక యాజమాన్యానికి ప్రజా సేవకూ సంబంధించినవిగా తయారైనాయి,

"పరిపాలనాయంత్రం, యీనాడు ప్రజాక్షేమం కోసమే పాటుబడాలి. ప్రజలు కూడా నిజానికదిలాగే వ్యవహరిస్తోందని సంపూర్ణంగా విశ్వసించాలి."

ముల్కనూరు సోషల్ క్లబ్

ముల్కనూరు, అక్టోబరు 6

ముల్కనూరు సోషల్ క్లబ్ తృతీయ వార్షికోత్సవం అక్టోబరు 1వ తేదీన బి. డి. ఓ. శ్రీ సి వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతన జరిగింది.

ఉదయం 8 గంటలకు జాతీయ జండా ప్రతిష్ఠాపనోత్సవంజరిగింది సాయంత్రం టేబిల్ టెన్నిస్ మాచ్ జరిగింది.

క్లబ్ కార్యదర్శి శ్రీ ఏ. కే. విశ్వనాథరెడ్డిగారు నివేదికను, ఆదాయ వ్యయపట్టికను చదివి వినిపించి సభ్యుల ఆమోదం పొందారు. 1955లో స్థాపితమైన ఈ క్లబ్బుకు ఇప్పుడు రూ 818 విలువగల ఆస్తి యేర్పడింది,

మంత్రులు శ్రీ డి. సంజీవయ్య, శ్రీ కళావెంకట్రావ్ గారలు క్లబ్బును దర్శించినప్పుడు ఇచ్చిన అభిప్రాయాలు చదవి వినిపించబడినవి,

ఈ వార్షికోత్సవ సందర్భంలో ఆటలపోటీలు జరుపబడినవి. వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు పంచబడినవి.

శ్రీయుతులు జిన్నాపుల్లారెడ్డి, వి. చంద్రయ్య, ఏ. కే. విశ్వనాథరెడ్డి గారలు ఉపన్యసించారు.

మహాత్మునికి గ్రామీణ ప్రజల శ్రద్ధాంజలి

ఊరూరా గాంధీ జయంత్యుత్సవాలు

రాష్ట్ర హోం మంత్రి "పదయాత్ర"

సికింద్రాబాద్, అక్టోబర్ 6

రాష్ట్ర హోంమంత్రి శ్రీ కె. విరంగారెడ్డి, నేడు అల్వాల్ ప్రాంతంలో "పదయాత్ర" చేశారు,

అసెంబ్లీ సభ్యుడు డాక్టర్ ఎమ్. ఎస్, లక్ష్మీనరసయ్య మంత్రికి స్వాగతమిచ్చారు.

ఈ లక్ష్మీనరసయ్యగారితో సహా శ్రీ రంగారెడ్డి, వెంకటాపూర్, లోక్కుంట, మరికొన్ని ప్రదేశాలలో పర్యటించారు ప్రతిచోటా ప్రజలు ఆయనకు స్వాగతమిచ్చారు. పలుచోట్ల విజ్ఞాపన పత్రాలు సమర్పించబడినవి.

కాలినడకన యాత్ర ముగిసిన తరువాత, శ్రీ రంగారెడ్డి, డాక్టర్ లక్ష్మీనరసయ్యగారి గృహంలో విశ్రాంతి తీసుకొన్నారు.

కరీంనగర్

కరీంనగర్, అక్టోబరు 7

గాంధీ జయంతి సందర్భంగా అక్టోబరు 2 వ తేదీ ఉదయం 9-30 గంటల నుండి 10-30 వరకు కరీంనగరం రామమందిరంలో పౌర సమితి పక్షమున సూత్ర యజ్ఞం జరుపబడింది. బి.టి.ఎస్. విద్యార్థులు, ఖాదీ కార్యకర్తలు, పౌరులు కలసి సుమారు 150 మంది ఈ యజ్ఞంలో పాల్గొన్నారు. 10-30 నుండి పౌరులందరు కలిసి సామూహిక ప్రార్థనలు జరిపినారు, శ్రీ బి. వెంకటరామారావుగారు ఈశావాస్యోపనిషత్తు- శ్రీ సర్వోత్తమరావుగారు బైబిల్- బి.టి.ఎస్, విద్యార్థులు ఖురాన్ పారాయణ చేసినారు. శ్రీ యల్. ముత్తయ్యగారు బైబిలుపై వ్యాఖ్యానం చేస్తూ దీనిలోని అశయాలను గాంధీగారి జీవిత ఆశయాలతో పోల్చారు. కిన్డర్ గార్టెన్ వారి బాలబాలికలు గాంధీ గారిని గూర్చిన చక్కని గేయాలు పాడినారు. తదనంతరం అదే కిన్డర్ గార్టెన్ బాలబాలికలు సాంస్కృతిక ప్రదర్శనాలు జరిపినారు. శ్రీ వసంతరావు తులిజాపూర్కర్ గారు సర్వోదయ పాత్రను గూర్చియు, అనేక సందర్భములలో తాము రచించిన కవితను అనేక భాషలలో హార్మోనియమ్‌పై పాడి సభికులను ఆనందింప చేశారు. తదనంతరం స్థానిక సంగీత మండలి (ఫ్రెండ్) ఆర్కెస్ట్రా వారు గానసభ చేసి తమ కళానైపుణ్యంతో సభికులను రంజింపజేశారు, తదుపరి రామధున్ జరిపారు. ఈ కార్యక్రమాలన్నింటికి శ్రీ జె. రమాపతిరావుగారు అధ్యక్షత వహించారు సుమారు 2 వేల మంది ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు

సాయంత్రం 4 గంటల నుండి అదే రామ మందిరములో తిరిగి సూత్ర యజ్ఞం జరుపబడింది.

కరీంనగరంలో 400 ఇండ్లలో సర్వోదయ పాత్రలు పెట్టబడినవి,

భూ దాన ప్రచారం

సెప్టెంబరు 30 వ తేదీ సాయంత్రం కరీంనగరం బేసిక్ జూనియర్ పాఠశాలలో జరిగిన సమావేశానికి శ్రీ దుర్గారాజుగారు అధ్యక్షత వహించారు. శ్రీ బి. వెంకట రామారావుగారు ఉపన్యసిస్తూ విద్యార్థులు పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలనియు, సంపత్తిదాన, శ్రమదాన, సర్వోదయ పాత్రమున్నగు ఉద్యమాలలో కార్యకర్తలలో భాగస్వాములు కావాలనియు కోరినారు తీరిక సమయాల్లో ఉపాధ్యాయులు ఈ పని నిర్వహించాలన్నారు,

అమిస్తాపురం

అమిస్తాపురం (మహబూబ్‌నగర్ జిల్లా) అక్టోబర్ 7

జాతిపిత పూజ్యబాపుజీ 89 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అమిస్తాపురం ఉన్నిపారిశ్రామిక సహకారసంఘంవారి తరపున సంఘ ఆవరణలో నిరాడంబరంగా సభ జరుపబడింది. స్థానిక తహసీల్‌దారుగారు అధ్యక్షత వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గార్లపాడు రాఘవేంద్రరావుగారు ప్రసంగిస్తూ దేశంలోమూలలో ఆ బాలగోపాలమూ నేడు జరుపుకున్న గాంధీ జయంతి ఉత్సవ విశిష్టతను బహుచక్కగా వివరించారు. సంఘంక్రింద పనిచేస్తున్న వందలాది పారిశ్రామికుల బాలబాలికలకు సంఘంచేస్తున్న సహాయానికి శ్రీ రాఘవేంద్రరావ్ గారు జోహారులు అర్పిస్తూ, ఇకముందుగూడా ఇలాగే సహాయంచేయాలనీ, సంఘం చేసే సహాయాన్ని సోదర పారిశ్రామికులు బాగా వినియోగించుకొని అభివృద్ధిలోనికి రావాలని ఉద్బోధించారు

సభాధ్యక్షులు పారిశ్రామికుల పిల్లలకు దుస్తులు, పలకలు, కాపీబుక్కులు వగైరా పంపిణీచేశారు సంఘ కార్యదర్శి శ్రీ కె. వీరాస్వామిగారు, సభికులకు అధ్యక్ష, ఉపన్యాసకులకు తమకృతజ్ఞత తెలిపారు.

ముత్తకూరు

ముత్తకూరు, అక్టోబరు 8

ప్రతి సంవత్సరమూ జరుగుతున్న రీతిగానే ఈ సంవత్సరం గూడా ఇక్కడ గాంధీ జయంతి ఉత్సవాలు కడు వైభవంగా జరిగాయి.

గ్రామంలోని అనేక సంస్థలలో అందా వందనోత్సవాలు జరిగాయి.

వైశ్య విద్యార్థి సంఘం వారు సరిగా 1 గంటకు మహాసభ యేర్పాటు చేశారు. గాంధీ జయంతి ప్రాముఖ్యాన్ని గూర్చి పలువురు ప్రసంగాలు చేశారు. ఈ సందర్భాన తేనీటి విందు గూడా జరిగింది మహిళా మండలి వారు భగవద్గీత పారాయణయేర్పాటు చేశారు.

వైశ్య సంఘం వారు గాంధీజీ పటాన్ని చక్కగా అలంకరించి ఒక బండిలో పెట్టి భజనలు చేస్తూ బ్యాండు వాయిద్యంతో గ్రామంలో ఊరేగించారు

రాత్రి 9 గంటలకు గ్రామ ఉన్నత పాఠశాలలో బహిరంగ సభ యేర్పాటు చేయబడింది. కాని వర్షంవల్ల అపి చేయబడింది ఎస్. ఇ. ఎస్. వారు వ్యవసాయాభివృద్ధి, పశుపోషణ, కోళ్ళ పెంపకానికీ, కుటుంబ నియంత్రణకు సంబంధించిన చలన చిత్రాలను ప్రదర్శించారు ఉత్సవాలు చాలా విజయవంతంగా సమాప్తమైనవి.

జోగిపేట

జోగిపేట, అక్టోబరు 2

గాంధీ జన్మదినోత్సవం సందర్భాన అక్టోబరు 2 వ తేదీన మనుసానిపల్లి లక్ష్మన్నగారి దుకాణంలో రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ బస్వ మాణయ్యగారు ఒక సభ యేర్పాటు చేశారు, శ్రీ చింతల గురుచరణంగారు అధ్యక్షత వహించారు.

శ్రీ బస్వ మాణయ్య, శ్రీ బి. లక్ష్మయ్య, అరిశే ఆశయ్య మొదలైనవారు గాంధీజీ దేశ సేవను గూర్చి, గుణగణాలను గూర్చి వివరించారు.

గోవధను నిషేధించి గోమాతను రక్షించాలని సభ వారు తీర్మానించారు.

కేరళ ప్రభుత్వంపై ఆరోపణలు

నంబూదిపాద్‌కు టెలిగ్రామ్ లేఖ

మద్రాస్, అక్టోబర్ 7

కేరళలో జరిగిన కొన్ని సంఘటనలకు సంబంధించిన కొన్ని విషయాలపై కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ నుంచి ఒక లేఖ వచ్చిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూదిరిపాద్ నేడు ఇక్కడ విలేకరులతో అన్నారు. కేరళ ప్రభుత్వంపై అస్పష్టమైన ఆరోపణలు చేయటానికి బదులు అటువంటివి ఏవైనా ఉంటే వాటిని విస్పష్టంగా తెలియాలని ఇటీవల శ్రీ నంబూదిరిపాద్ చేసిన ఒక ప్రకటనకు సమాధానంగా ఆ లేఖ వ్రాయబడినది. లేఖలోని వివరాలను వెల్లడించటానికి నంబూదిరిపాద్ నిరాకరించారు.

కేంద్ర కమిటీ చర్చలు సమాప్తి

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో పాల్గొనటానికి గాను శ్రీ నంబూదిరిపాద్ నేడు ఇక్కడికి వచ్చారు కమిటీ నిన్నటిదినం కేరళ పరిస్థితిగూర్చి చర్చించినది. నేడు వ్యవసాయ సమస్యలపై చర్చలు జరిగి రాత్రితో సమావేశం ముగిసినది కేంద్ర కమిటీ సమావేశంలో జరిగిన నిర్ణయాలన్నిటినీ పార్టీ జాతీయకార్యవర్గానికి సమర్పిస్తారు. కౌన్సిల్ గ్రేపు సాయంత్రం నుంచి ఇక్కడ సమావేశమౌతున్నది కేంద్ర కమిటీ చేసిన నిర్ణయాలను వారు పరిశీలిస్తారు.

సంగారెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 7

జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్ కె. సేతుగారి అధ్యక్షతన సంగారెడ్డిలో గాంధీ జయంతి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగినది. మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ గాదె శంకరయ్యగారు ఉత్సవాన్ని నిర్వహించారు.

అధికారులు, అనధికారులు పెక్కుమంది ఉత్సవములో పాల్గొన్నారు శ్రీ జానకిరామయ్య శర్మగారు వేదగానం చేశారు శ్రీ కృష్ణమాచారి గారు గీతాశ్లోకాలను, దేవీప్రసాదు గాంధీ గీతాలను గానం చేశారు.

అనంతరము కృష్ణమాచారి (ఎం. ఎల్. ఎ) గారు గాంధీ జీవితమును గూర్చి ఉపన్యసించిరి. శ్రీ రామారెడ్డి గారు ప్రతి సంవత్సరము జరుపు గాంధీ జయంతులు ఒక దీక్షవంటివనీ, నిర్మాణ కార్యక్రమంలో ఈ జయంతులు ఆదర్శప్రాయములని ఉపన్యసించిరి.

దేవీప్రసాదుగారు సంగారెడ్డిలో గాంధీ విగ్రహమును స్థాపించటానికి సంబంధించి ఎన్నాళ్ళనుండియో అలోచనలు జరుగుచున్నవనీ ఇంతవరకు అవి ఆచరణలోకి రానందున విచారం వెల్లడించిరి. శ్రీ రామారెడ్డిగారు ఈ విషయమున దీక్షవహించి నెరవేర్చాలనీ, అందుకు అంతా సహకరించవలసి యున్నదనీ ఉపన్యసించిరి.

అల్లాదుర్గం

అల్లాదుర్గం, అక్టోబరు 4

అందోలు తాలూకా, అల్లాదుర్గం మాధ్యమిక పాఠశాల ప్రజలు గాంధీ జయంత్యుత్సవము అతి వైభవోపేతముగా జరుపబడింది. ఈ సందర్భమును పురస్కరించుకొని ఈ నెల 2, 3 తేదీలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గ్రామమునకు వెలుపల వర్షాల వల్ల తెగిపోయిన కుంటగట్టు గండి వెంబడి వచ్చే నీటిపాలుచేత వాహనములకుగాని, మనుష్యులకుగాని దాటుటకు అతికష్టంగా నున్న మెయిన్ రోడ్డుపై గట్టకు కొంతదూరాన ఒక చిన్న వంతెన నిర్మాణము గావించిరి. జాతిపిత గాంధీగారి సిద్ధాంతములను పురస్కరించుకొని శ్రమదానం అత్యుత్సాహంతో నిర్వహింపబడెను గట్టిని. జూనియర్ మోయుచు గాంధీగారి పీఠికాపాఠమైన "రఘుపతిరాఘవ రాజారాం" అను గీతాలాపన చేయుచు నిర్మాణాత్మక కృషిపట్ల చూపిన విద్యార్థి-భక్తుల్ప్రాహములు కొని యాడదగినవి.

తాడేపల్లి గూడెం

తాడేపల్లి గూడెం, అక్టోబరు 2

గాంధీ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు మువ్వల గోపాలరావు, జి ఆర్. వర్మ, అడిలి సుబ్బారావు, పల్లిశి గంగరాజు, జోస్యుల వెంకటరత్నం మొదలగు వారు పాల్గొన్నారు

తాలూకా కాంగ్రెస్, పెంటపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీయుతులు కాపిరెడ్డి, వెంకటాప్రభు ఊరేగింపు తీశారు.

తాడేపల్లి గూడెం పట్టణ కాంగ్రెస్ వారు గాంధీ జయంతి సందర్భముగా మూడు వందల సభ్యులను చేర్పించారు

అప్పరాల

అప్పరాల, అక్టోబరు 3

మహాత్మగాంధీ జన్మదినోత్సవ సందర్భంగా శ్రీ కృష్ణ గ్రంథాలయంలో ఉదయం 8-30 కు జండావందనం జరిగింది, సాయంత్రం 5-30 కు గ్రంథాలయధ్యక్షులైన శ్రీ వి క

తొళ్ళ కార్ఖానా కార్మిక సత్యాగ్రహం నిలుపుదల

లేబర్ కన్‌సిలియేషన్ ఆఫీసర్ జోక్యం కలిగించుకోవటం ద్వారా

సికిందరాబాద్, అక్టోబరు 7

జీతాలరాం తొళ్ళ కార్ఖానా మూసివేసినందుకు తమ అసమ్మతిని ప్రదర్శిస్తూ ఆ కార్ఖానా కార్మికులు బేగంబజారులోని తమ ప్రొప్రయిటరు యింటి ముందు కూర్చుని సాగిస్తున్న సత్యాగ్రహం, లేబర్ కన్‌సిలియేషన్ ఆఫీసర్ ఈ.ఎన్. ఎ. యం. మూసాని కలిగించుకొన్న జోక్యంవల్ల ఆగిపోయింది.

న్యాయసమ్మతమైన షరతులమీద వివాద పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నట్టు కార్ఖానా ప్రొప్రయిటరు కన్సిలియేషన్ ఆఫీసరుకు హామీ యిచ్చినటు కూడా ఈ సందర్భంలో తెలియవస్తోంది.

పై సత్యాగ్రహం హిందీ మజ్దూర్ సభకు సంబంధించిన తొళ్ళ పనివారల సంఘమాజమాన్యాన జరిగింది.

సాహిత్య సమావేశం

ఉరుపుటూరు రాఘవాచార్యుల కావ్యగానం

కరీంనగరం, అక్టోబర్ 7

సెప్టెంబరు 28వ తేదీ రాత్రి 8 గంటలకు కరీంనగరం సెంట్రల్ హోటల్ లో-ఆవరేటెడ్ బ్యాంక్ ఆవరణలో సర్వోదయ మాసం పందర్భంగా మాధ్యమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమాన్ శ్రీనివాసాచార్యులవారి అధ్యక్షతన సాహిత్య సమావేశం జరుపబడింది. శ్రీ కాట్నపల్లి నాగభూషణంగారు సభను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీమాన్ ఉరుపుటూరు రాఘవాచార్యులుగారిని శ్రీ వి. వేంకటరామారావుగారు పరిచయం చేశారు. శ్రీ రాఘవాచార్యులు భూదాన ఉద్యమాన్ని ప్రశంసించిన తరువాత తమ కవితాగానంచేసి సభికులను రంజింపజేశారు. తదనంతరం శ్రీ శ్రీనివాసాచార్యులుగారు తమ కవితను పఠించారు. శ్రీ లోధవాద్రి శాస్త్రిగారి కృతజ్ఞతా వందనములతో సమావేశము ముగించబడినది.

క్విమోయ్ దీవులకు సామగ్రి చేరవేత

ఇప్పటికి అమెరికన్ నౌకల రక్షణతో జరుగుతున్నదట

తైపే, అక్టోబర్ 7

క్విమోయ్ ద్వీపంపై కమ్యూనిస్టుల కాల్పుల విరమణ అవకాశాన్ని వినియోగించుకొని తోమింటాంగ్ సైన్యం బోటులలో అత్యవసర వస్తువులను చేరవేసినది.

క్విమోయ్ ద్వీప పరిసరాల్లోఉన్న చిన్న దీవుల సముదాయానికి అత్యవసర వస్తువులు చేరవేయబడినవి.

47 రోజులుగా కమ్యూనిస్టు చైనా నిర్విరామంగా కాల్పులు సాగిస్తుండటం వల్ల క్విమోయ్ దీవులకు సప్లయిలు చేరవేయటం అసంభవమైనది. క్విమోయ్ దీవిలో ఇక కొన్ని వారాలకుమాత్రమే సరిపడే సామగ్రి ఉన్నదనగా కమ్యూనిస్టు చైనాకాల్పులను కాత్కాలికంగా విరమించినది. క్విమోయ్ హార్బర్ సమీపంగా ఉన్న టాటన్, ఎర్టన్ దీవులలో కూడా సామగ్రి చాలా లోటుగా ఉన్నట్టు చెప్పబడుతున్నది. విమానాల ద్వారా నిన్న క్విమోయ్ ద్వీపంపై 2000 టన్నుల సామగ్రి చేరవేయబడినది.

కాల్పులవిరమణకుకమ్యూనిస్టు చైనా ఒకషరతు విధించినది. అమెరికన్ కాపలా నౌకలు ఉపసంహరించబడాలన్నదే ఆ షరతు.

వాషింగ్టన్ నుంచి ఇతరత్రా ఉత్తరువులు అందితే తప్ప, కాపలాగా నౌకలు వెళ్లటం కొనసాగుతుందని ఫార్మోజా ప్రాంత అమెరికన్ సేనాధిపతి వైస్ అడ్మిరల్ రోలాండ్ స్మూట్ అన్నారు.

(కాపలాగా అమెరికా నౌకలు వెళ్లరాదని సప్తమ దళానికి ఉత్తరువులు జారీ చేయబడిన వని వాషింగ్టన్‌లో విశ్వసనీయ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చినది)

నేడు కూడా అమెరికన్ కాపలాతో క్విమోయ్‌పై విమానాలద్వారా సామగ్రి జార విడువబడుతున్నదని సేనకలిస్టు ప్రతినిధి రేల్ అడ్మిరల్ లియు చిహోహ్‌టు వెల్లడించారు.

కమ్యూనిస్టు స్థావరాలను తమలు పునర్నిర్మించుకొంటున్నారనీ, అయధాలను మరమ్మతు చేసుకొంటున్నారనీ, స్థావరాల వద్ద 1500 మంది కార్మికులు పని చేస్తున్నారనీ అయన అన్నారు.

కరీంనగర్ చేనేత సహకార సంఘం తొమ్మిదవ వార్షిక సభ

తీర్మానాలు

కరీంనగర్, అక్టోబర్ 8

కరీంనగర్ చేనేత కార్మికుల సహకార సంఘం నవమ వార్షికోత్సవం సెప్టెంబరు 31 తేదీ నగలు రెండు గంటలకు స్థానిక వీరాంజనేయస్వామివారి దేవాలయంలో జరిగింది. సంఘాధ్యక్షులు శ్రీ కనుకుంట్ల నరసయ్యగారు సహకార ధ్వజారోహణోత్సవం చేశారు. శ్రీ పి. సిద్ధిరాములుగారు సహకారగీతాలాపన గావించారు.

రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ పి. చొక్కారావుగారు సభను ప్రారంభిస్తూ సభ్యులందరు ఇదివరకు వలెనే ఐక్యంగా ఉండి, ఉత్పత్తి పెంచి, ప్రభుత్వం చేస్తున్న సహాయంవల్ల పూర్తి లాభం పొందాలని ఉద్బోధించారు. సంఘాల వికేంద్రీకరణవల్ల అభివృద్ధికి అవకాశాలుంటే తప్పక వికేంద్రీకరణ జరగాలనీ, సంఘ చరమానికి దారితీసే పనులేవీ చేపట్టకూడదనీ హెచ్చరించారు. వార్షిక నివేదికను ఒక మాసం ముందుగా సభ్యులకు అందజేసినట్లయితే వారు వ్యాపార వ్యవహారాలను అవగాహన చేసుకొని మహాసభలో చర్చించేందుకు అవకాశం ఉంటుందని సూచించారు.

కరీంనగర్ సహకారశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ కే. వెంకటరెడ్డిగారు ప్రసంగిస్తూ యోగ్యమైన కార్యవర్గాన్ని ఎన్నుకొని సంఘాన్ని సుస్థితిగా నడపాలని ఉద్బోధించారు.

రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ రాజేశ్వరరావుగారు ప్రసంగిస్తూ చేనేత పరిశ్రమ మిల్లుల పోటీని ఎదుర్కొనగలందులకుగాను మిల్లుబట్టలపై పన్నులు విధించి ప్రభుత్వం సహాయం చేస్తున్నదనీ ఈ సహాయాన్ని చేనేతపరిశ్రామికులు సంపూర్ణంగా ఉపయోగించుకొని పరిశ్రమను అభివృద్ధిచేయాలనీ ఉద్బోధించారు. సంఘాన్ని పారిశ్రామికుల జీవిత పరిస్థితిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత చడువుకున్న వారిపై ఉన్నదని ఉద్బోధించారు. ఉత్పత్తి ఐన బట్టలకు సరియైన విక్రయ సౌకర్యాలు కల్పించినప్పుడే చేనేత పారిశ్రామికుల ఆశయాలు సఫలం కాగలవని అన్నారు. సంఘాల వికేంద్రీకరణ అందరికీ అధిక సౌకర్యాలు కలిగించేటట్లయితే హర్షించదగినదేనని, కాని వికేంద్రీకరణ అధికార వ్యామోహంతో కూడుకొని సంఘపతనానికి దారితీయగూడదని హెచ్చరించారు.

తరువాత కార్యదర్శి శ్రీ వెంగళదాస్ నారాయణగారు వార్షిక నివేదిక, నూతన సంవత్సర ఆదాయవ్యయ పట్టిక సమర్పించి, సభ్యుల ఆమోదం పొందారు.

తీర్మానాలు

సంఘ వికేంద్రీకరణ జరగాలని సభవారు తీర్మానించారు.

సంఘ సభ్యులు ప్రాథమిక సంఘాల నుంచి వస్త్రములను ఖరీదు చేయడానికి అనుమతించాలనీ, అట్టివస్త్రాలకు సరిడీ ఇవ్వాలనీ సభవారు ప్రభుత్వాన్ని కోరారు. ముడిసిపాలిటీవారు విధిస్తున్న వృత్తి పన్నులనుండి చేనేత పరిశ్రమను మినహాయించాలని కోరడమైనది. ప్రతి సంవత్సరమూ, వ్యాపార మాంద్యం సర్వడిన కాలంలో బట్టలు బాగా అమ్ముడుపోవటానికిగాను అదనంగా రిబేటు పైసాలు సబ్సిడీ ఇవ్వాలని సభవారు కోరారు.

కరీంనగర్‌లో గూడా సాధ్యమైనంత త్వరలో 'వీవర్స్ కాలనీ' పథకాన్ని అమలు చేయాలని కోరడమైనది.

రిజర్వు బ్యాంకు నుండి చేనేత సంఘాలకు వెంటనే డబ్బు ఇప్పించాలని కోరడమైనది.

నూతన కార్యవర్గం

జరుపబడిన ఎన్నికలలో ఈ కింది వారు ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీ యం. రాజలింగం, ఉపాధ్యక్షులు శ్రీ వి. వెంకటయ్య. కార్యదర్శి శ్రీ వెంగళదాస్ నారాయణ, కోశాధికారి శ్రీ నల్ల రామచంద్రం. ఇంకా 7 గురితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకోడమైనది.

శ్రీ భూమయ్యగారి వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

రాత్రి హరికథా కాలక్షేపం జరిగింది.

కేరళలో ఇంకా విషాన్న సంఘటనలు

ట్రిచూర్, అక్టోబర్ 8

విషంగలిసిన ఆహారాన్ని తిన్నారన్న అనుమానంపై జిల్లా హాస్పటల్‌లో ఈ రోజున 25 మంది వ్యక్తులు చేర్చబడ్డారు. కుళ్ళిపోయిన పురిలో దాచబడిన ధాన్యాన్ని దంచి వండుకొని తిన్నమీదట వీరందరికీ వాంతులు, కడుపునొప్పి, విరేచనాలు మొదలైనవి పట్టుకొన్నట్టు హాస్పిటల్ అధికారులు సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. హాస్పిటల్‌లో చేరిన వారిలో ఎక్కువ భాగం స్త్రీలు, పిల్లలు.

నవంబర్ 23 న ఫ్రాన్స్‌లో ఎన్నికలు

ఎన్నికలచట్టాన్ని సవరించాలని ప్రభుత్వం నిర్ణయం

పారిస్, అక్టోబర్ 7

పార్లమెంటు సభ్యత్వ నియోజకవర్గాల ఎన్నికల పద్ధతిలో అనేక చిక్కులతో కూడుకొని ఉన్నందున దానిని సవరించటానికి కొత్త ఎన్నికలచట్టాన్ని ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి మండలి నేడు నిశ్చయించినది.

ఇప్పుడు అమలులోఉన్న పద్ధతి ప్రకారం అభ్యర్థి విజయం పొందటానికి అవసరమైనచోట్ల మొదటి పోలింగ్‌లో రాకపోయినచోటుంటే, కొత్త చట్టం ప్రకారం రెండవపోలింగ్ జరుగుతుంది.

వచ్చేనవంబర్ 23 వ తేదీన కొత్త సెనెటర్ల అసెంబ్లీకి (పార్లమెంట్) ఎన్నికలు జరుగుతాయి. రెండవసారి పోలింగ్ అవసరమైనచోట్ల నవంబర్ 30 వ తేదీనకూడా పోలింగ్ జరుగుతుంది.

జనరల్ డిగాల్ అభ్యర్థిగా నిలిస్తే రెండవ పోలింగ్ అవసరమని భావించబడుతున్నది. కొత్తఎన్నికలకు సంబంధించిన విషయాలను సమాచారశాఖమంత్రి శాకస్ సాస్టల్ వెల్లడించారు. నేషనల్ అసెంబ్లీ సభ్యులసంఖ్య 545 నుంచి 465కి తగ్గించబడినదనికూడా ఆయన వెల్లడించారు.

గోమతి నది విజృంభణ

లక్నో నగరంలో నరదనీరు ప్రవేశం

లక్నో, అక్టోబర్ 7

ఇటీవల కురిసిన అధికవర్షాల ఫలితంగా గోమతినది నీటిమట్టం నేటి ఉదయానికి 863 కడుగుల 8 అంగుళాలకు హెచ్చినది.

ఈ మట్టం 1936 సంవత్సరంలో నమోదైన వరదల నీటిమట్టంకన్న 8 అంగుళాలు ఎక్కువ.

లక్నోజిల్లాలో నూరు గ్రామాలకు పైగా నదివరదలకు గురియైనవని లక్నో నగరంలోని 12 బస్తీలలో వరదనీరు ప్రవహిస్తున్నది.

సుడులు తిరుగుతూ మహోధృతంగా ప్రవహిస్తున్న గోమతినది వరదనీరు మెడికల్ కళాశాల ఆస్పత్రి గోడలను తాకుతున్నది అనుమానిస్తున్నారు. కూడా వరదనీరు మెట్లదాకా ప్రాకుతున్నది. లక్నోలో మోతీమహల్ వద్ద కొత్తగా నిర్మించబడిన స్టేడియమ్ పూర్తి సరస్సుగా తయారైనది.

వరద హెచ్చుతున్నందున జలమగ్నమైన ప్రాంతాలనుంచి ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని లక్నోజిల్లా మేజిస్ట్రేట్ ఉత్తరువులు జారీ చేశారు.

లక్నో విశ్వవిద్యాలయంతోటలోనూ ఆర్ట్స్ కళాశాలవద్దనూ మోకాలిలోతు నీరు ప్రవహిస్తున్నది. టాగూర్ మార్గ మీదుగా నీరు ప్రవహిస్తున్నది. విక్టోరియా రోడ్డు పూర్తిగా మునిగిపోయినది. పల్లం ప్రాంతాల రోడ్లమీద నీరు ప్రవహించడం ప్రారంభమైనదనీ అధికారులు చెప్పినారు.

నదికి, కళాశాలకు మధ్యనున్న ప్రాంతం, నదిగడ్డకు, రెండవ భవనానికి మధ్యనున్న ప్రాంతం పూర్తిగా జలమయమైనది.

కేంద్ర చేతివృత్తుల సంస్థ

హైదరాబాదు, అక్టోబరు 4

జీతాల కమిటి నివేదిక 15 రోజులలో ప్రభుత్వానికి సమర్పించబడుతుందని ఆర్థిక శాఖమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు నేడు ఇక్కడ వెల్లడించారు.

ఈ కమిటీ అధ్యక్షుడైన శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నేడు చేతివృత్తుల పనుల సంస్థ విద్యార్థి యూనియన్ తరఫున ప్రసంగిస్తూ ఉద్యోగులకు అనవసరంగా ఆశలు కలిగించ గోరక పోవడంవల్ల తమ సలహాల విషయమై తాను ఇప్పుడేమీ చెప్పదలచ లేదని అన్నారు. తక్కువ జీతాలు పుచ్చుకునే హెచ్చు జీతాలు పెంచడానికి కమిటీ కృషి చేస్తున్నదని మాత్రం తాము చెప్పగలమని అన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు: 'రాష్ట్రంలో భారీ పరిశ్రమలు స్థాపించాలని ఎన్ని సార్లు విజ్ఞప్తులు చేసినామని దురదృష్టం కొద్ది కేంద్రం అంగీకరించ లేదు. భారీ పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ చాలా వెనుకబడి ఉన్నది. మన రాష్ట్రంలో కొన్ని భారీ పరిశ్రమలను స్థాపించడానికి కేంద్రం అంగీకరిస్తుందని ఆశిస్తున్నాము. పారిశ్రామికాభివృద్ధి సుశిక్షితులైన సాంకేతిక శాస్త్రజ్ఞులపై ఆధారపడి ఉండడంవల్ల రాబోవు సంవత్సరాలలో సాంకేతిక సంస్థలు ఎక్కువగా అవసరమై ఉంటవి. రాష్ట్రాన్ని పారిశ్రామికంగానూ, ఇతర విషయాలలోనూ అభివృద్ధి చేయాలనిరాష్ట్రప్రభుత్వం ఎంత పరితపించినప్పటికీ ఆదాయ వనరులు పరిమితంగా ఉండడం వల్ల మనం వాంఛించినంత శీఘ్రంగా ముందుకు వెళ్ళ లేకుండా ఉన్నాము. ఇంకా పన్నులు విధించడానికి వీలులేదు. ఇప్పుడున్న పన్నులే భారంగా ఉన్నవని గగ్గోలు పెడుతున్నారు' అని మంత్రి ఉపన్యసించారు.

సంస్థ సూపరింటెండెంటు శ్రీ కె. రామారావుగారు సంస్థ చరిత్రను సంక్షేమంగా తెలిపారు.

సాంకేతిక విద్యా డైరెక్టరు శ్రీ సి. వి. డి. మూర్తిగారు మంత్రికి సంస్థలోని వివిధ విభాగాలనూ చూపారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఖాన్ మంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీ లీలా కుమార్ వందనాలు సమర్పించారు. సంస్థలో జరుగుతున్న పనులలో మంత్రి శ్రద్ధానక్తులు చూపారు. సంస్థ చేస్తున్న మంచి పనిని ప్రశంసించారు.

ఆంధ్రజనత

శుక్రవారం, అక్టోబర్ 10, 1958

హైదరాబాద్

ఎ

415.4 మీ (140 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 హైదరాబాద్ బి. వలె 8-15 హిందీలో వార్తలు 8-30 స్ట్రోతయీ లక్ష్మీధర సంపాదకత్రయం: ప్రజలగము (హిందీ) 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె 1-00 శ్రీ సంసార్ (హిందీ) 1-30 ప్రభావతి ముషిఫ్: హిందూస్థానీగాత సంగీతము 1-50 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగమ్ సంగీత్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ బి వలె 6-15 ఉర్దూ సంచిక 6-45 సుగమ్ సంగీత్ 7-00 హైదరాబాద్ బి వలె 7-15 గాంధీ చర్చ (ఉర్దూ) 7-30 హైదరాబాద్ బి వలె 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాద్ బి వలె 10-00 ప్రభావతి ముషిఫ్: హిందూస్థానీ గాతసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42,02 మీటర్లు (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగున వార్తలు 7-15 ఐ. తెల్లాయి: వీణ 7-40 గాంధీచర్చ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాద్ ఎ వలె 8-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.83 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 లలిత్ సంగీత్ 1-00 ఐ. తెల్లాయి: వీణ 1-30 హైదరాబాద్ ఎ వలె 1-50 తెలుగున వార్తలు 2-00 వీణ: నిలయవిద్వాంసులు 2-20 హైదరాబాద్ ఎ వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4989 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15, గ్రామస్థుల కార్యక్రమము, గీతాలు, మహిళల కార్యక్రమము, గీతాలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, రంగులరాట్నం, గ్రామాలలోని పిల్లల కార్యక్రమము, చీరపురుగులమహాసభ నాటిక 7-30 కర్ణాటక సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 జతిరి సత్కారము. నాటిక, రచన: వి. రామచంద్రమూర్తి 9-30 లలిత సంగీత్: డి. సోమసుందరం, డి. సుశీల. సభ 10-00 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857,1 మీటర్లు (84 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసారకర్తలకు 6-40 భక్తి గీతాలు 7-00 తెలుగున వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 7-40 గాంధీచర్చ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసారసమాప్తి

మ॥ 1-00 గానవాహిని 1-30 సుప్రభాత్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 తెలుగు పద్యాలు 2-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, గీతాలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రాధ, జయలక్ష్మి 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో 9-00 లలిత్ సంగీత్ 9-50 కె. విశ్వనాథ్: పద్యాలు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కలకత్తా

కలకత్తా రేడియోస్టేషన్‌లో లేఖ్‌కోనికి సంబంధించిన ఈ రోజు మధ్యాహ్నం ఒక బండిపై బాంబు విసిరినప్పుడు బిటిఎమ్ రకాలు జరిపిన కాల్పులలో ఒక సైనికుడు పౌరుడు మరణించారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 42255

బుధవారం 8-10-1958

సన్నబియ్యం కొ॥	65-0-0	74-0-0
దొడ్డు బి॥	58-0-0	59-0-0
బి॥ జస్కుక్లు	60-0-0	68-0-0
19 వ నెంబరు	60-0-0	68-0-0
24 నెంబరు బి॥	67-0-0	69-0-0
తపుసు బి॥	68-0-0	68-0-0
ఫిస్లీ కొ॥ బి॥	64-0-0	64-8-0
కె, 12 బియ్యం	65-0-0	---
తొన్నలు-కొల్లిని	42-0-0	48-0-0
పసుపు	53-0-0	58-0-0
కందులు	60-0-0	64-0-0
ఎర్రకందులు చి॥	55-0-0	68-0-0
పెసలు	56-0-0	59-5-0
మినుములు కొ॥	48-8-0	49-11-0
శనగలు	...	58-0-0
ఉలవలు	68-0-0	64-0-0
వెల్లం	48-0-0	58-0-0
ఎస్. కె. కె.	66-0-0	67-0-0
మిర్చి	170-0-0	200-0-0
చింతపండు	60-0-0	72-0-0
ఉల్లిగడ్డ	20-0-0	24-0-0
గోధుమలు	82-0-0	86-0-0
యెర్రగోధుమలు	68-0-0	69-8-0
కుసుమలు	48-0-0	50-0-0
నువ్వులు	95-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	69-0-0	70-0-0
ఆముదాలు	68-0-0	---
పత్తిగింజలు	87-0-0	88-0-0
నూనె 12 సేర్లు	18-0-0	--
కందిపప్పు పె॥	88-0-0	88-0-0
కందిపప్పు చి॥	80-0-0	88-8-0
మిసర పప్పు	67-0-0	68-0-0
పెసర పప్పు	80-0-0	82-0-0
శనగపప్పు	70-0-0	70-8-0
నిరశనగపప్పు	70-0-0	84-8-0
లంకపప్పు	70-0-0	---
ధనియాలు	41-4-0	45-0-0
యిలాతిశాయ	42-0-0	49-0-0

సిమెంటు ప్యాకింగ్ చార్జీలు

హైదరాబాద్, అక్టోబర్ 7

1958 అక్టోబరు 1 వ తేదీ నుండి 1958 డిసెంబరు 31 వ తేదీ వరకు కొత్తపేటలో సిమెంటు ప్యాకింగ్ చేయుటకు టన్ను 1 కి రు 12. 6 న. పై. లు నిర్ణయించబడినది.

కడప-రేణిగుంట రైలు మార్గంలో గండ్లు

కొత్త మార్గం మీదుగా రెయిన్లు మళ్లింపు

బొంబాయి, అక్టోబరు 7

అధిక వర్షాలవల్ల, కడప - రేణిగుంట మార్గంలో రెడ్డివల్లి, కందలూరు స్టేషన్ల మధ్య గండ్లు పడిన కారణంగా బొంబాయి-మద్రాసు సరాసరి రైళ్ల ప్రయాణానికి అవరోధం కలిగినదని ఇక్కడి సెంట్రల్ రైల్వే కార్యాలయం తెలపటం జరిగినది.

ఇక్కడి నుంచి, నేటి మధ్యాహ్నం బైలైదిన బొంబాయి-మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలు, రాత్రి బైలైదిన మెయిలు, అనంతా ఎక్స్‌ప్రెస్‌తో సహా మద్రాస్ వెళ్ళే ఇతర రైళ్ళు, వాడి, సికింద్రాబాద్, బెజవాడ స్టేషన్ల మీదుగా మద్రాసు చేరుకొన గలవని కూడా ప్రకటించ బడినది.

మద్రాసు నుంచి వచ్చే రైళ్ళు కూడా కొత్త మార్గంలో నడుస్తాయి. గనుక రేపు ఇక్కడకుచేరవలసిన రైలు ఆలస్యంగా రాగలదని ప్రకటించ బడినది.

అఖిల భారత వాలీబాల్ ఆటల పోటీలు

అక్టోబరు 23 నుంచి ప్రారంభం

హైదరాబాదు, అక్టోబరు 7

రాజాబహదూర్ వెంకటరామారెడ్డి ద్వితీయ అఖిల భారత వాలీబాల్ పోటీలు యింతకు ముందు ప్రకటించబడినట్లుగా అక్టోబర్ 22 నుండిగాక 23 వ తేదీ నుంచి ప్రారంభింపబడతాయి.

పోటీ చేయగలిచిన సంఘాల దరఖాస్తులు అక్టోబరు 11 వ తేదీ వరకు తీసుకోబడతాయని, 12 వ తేదీన యే కరుసలో యెప్పుడు యెవరితో ఆడవలసినదీ నిర్ణయింప బడుతుందని తెలుస్తోంది.

హైదరాబాదులోని విక్టరీ ప్లే గ్రౌండ్‌లో పైన చెప్పబడిన పోటీలు జరుగుతాయి. ఈ పోటీలలో బయట ఉళ్ళ నుంచి యిప్పటికప్పుడే చాలా జట్లు తమ దరఖాస్తులు పంపుకున్నాయని తెలుస్తోంది.

సికిందరాబాద్ కుటీర సంఘ సమాఖ్య

హైదరాబాద్, అక్టోబరు 7

సికిందరాబాద్‌లోని కుటీర సంఘాలన్నీ ఒక ఫెడరేషన్ (సమాఖ్య) గా యేర్పడి దానికి 'సికిందరాబాదులోపిడి సంఘటన్' అని నామకరణం చేసాయి. ఈ సమాఖ్యను శ్రీ మెడ్ల పాండురంగం గారు అధ్యక్షులుగా, శ్రీయుతులు యెట్ల మైసయ్యగారు ఉపాధ్యక్షులుగాను, ఎం. నరసింగరావు కార్యదర్శిగాను, కె. బుచ్చయ్యగారు సంయుక్త కార్యదర్శిగాను యెన్నుకోబడ్డారు. 12 మంది సభ్యులతో కూడిన ఒక కార్యవర్గం కూడా యీ సందర్భంలో నిర్మించ బడింది.

పై సమాఖ్య యీవెల మూడవ వారంలో ఒక సర్వసభ్య సమావేశాన్ని జరుపటానికి నిశ్చయించుకుంది.

రోడ్డు నిర్మాణం

హైదరాబాద్, అక్టోబర్ 7

హైదరాబాదు మల్లేపల్లి రోడ్డులో 1 నుండి 26 వ మైలు వరకు దుమ్ము లేవకుండా చేయుటకు ప్రభుత్వం రు 5.50 లక్షలు మంజూరు చేసినది. నల్లగొండ జిల్లాలో అదేరోడ్డు 33 నుండి 61 వ మైలు 543 అడుగుల వరకు మెటలింగ్ చేయుటకు రు 2.30 లక్షలు మంజూరైంది. మహబూబ్ నగర్ జిల్లాలో మక్తల్ - నారాయణపేట రోడ్‌లో రాతికట్టడపు వంతెనకై రు 4.22 లక్షలు మంజూరు చేయబడినది.

కావలెను

శాలువలకు పార్టుటైమ్ ఏజంట్లు కావలెను వివరాలకు, ఉచిత శాంపిల్సుకు వ్రాయండి.

Girson Knitting Works, Ludhiana (20)

45000 రేపులకు పైగా బాగుచేయబడినవి

PHONE 2729 టాన్‌సినాల్ ESTD. 1933

TONSINOL (REGD)

గొంతుకండలు (టాన్‌సిల్స్) సమస్త గొంతువ్యాధులకు అపరిమితమైన మందు.

TONSILS

నాష్ట్రినాల్ NOSTRINOL

సమస్త ముక్కు వ్యాధులకు ప్రఖ్యాతి గాంచినది

అన్నిమందులషాపులలో దొరకును

టాన్‌సినాల్ లేబొరేటరీ, మద్రాసు-1

ACC

ఎసిసి సిమెంటు కంట్రోలు ధరకు కావలసినంత లభిస్తోంది!

పెర్మిట్లు కావాలన్న బాధ ఏమీ లేదు

20 సంచుల ఎ. సి. సి. సిమెంటుతో మీ స్థిరాస్తిలో చాల కాలము ఉండే పనులు ఎన్నో చేయగలరు.

ఉదాహరణకు:

20 సంచుల ఎ.సి.సి. సిమెంటుతో అయే కొన్ని పనులు

3 గదుల యింటి నేలకు గచ్చు (650 చ॥అ॥)

లేక

3 గదుల యింటి గోడలకు ప్లాస్టరు (1300 చ॥అ॥)

లేక

50' పొడవు, 8' వెడల్పు, 3½" మందములో కాలు వెళ్లబడ్డ మార్గము

లేక

45' పొడవు, 4'8" ఎత్తు ప్రహారీ గోడ

లేక

6' ఎత్తు, 4" చదరముగా 135 అమ్మబోసిన కంచె స్తంభములు

లేక

వంటింటిని ఆధునికము చేయుటకు వండుకుందుకు రిన్నె, గోడలో అలమారులు, మురికినీరు పోయే ఒక కుండు, మొదలైనవి.

ఇంకా వివరములకు మరిదు ఉచిత పారిభాషిక సలహాకు

యీ ఎడ్రసుకు వ్రాయండి:

కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, 9, హూంట్ రోడ్, మద్రాసు.

అసోసియేటెడ్ సిమెంట్ కం. లి.

సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

—స్వాతంత్ర్య ఉద్యమపు ఒక తయారు

ముద్రణ, * ప్యాకింగ్

లేఖనము * ర్యాపింగులకు

సిర్పూరు కాగితమును

ఉపయోగించండి

ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డులతోసహా అన్నిరకములైన

కాగితములను తయారుచేయువారు

క్రిమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

ది సిర్పూర్ పేపర్ మిల్సు లిమిటెడ్

సిర్పూర్—కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలు

లోక్‌సభ స్పీకర్ సూచన

జార్జిలింగ్, అక్టోబరు 8

ఫెడరల్ రాజ్యాంగం పరిరక్షణ జరిగేయాంటే కేంద్ర ప్రభుత్వ బాధ్యతలేవో రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలేవో స్పష్టంగా నిర్వచించబడాలని లోక్‌సభ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు ఈరోజున ఇక్కడ సూచించారు. ముఖ్యమైన అన్నివిషయాల్లోనూ మెజారిటీప్రజానీకానికీ, ప్రతిపక్షవర్గానికీ మధ్య ఇతోధికంగా సమాలోచనలు జరగాలనిగూడా స్పీకర్ అన్నారు.

దేశంలోని శాసనశాస్త్రాధ్యక్షులపార్టీల సమావేశంలో శ్రీ అయ్యంగారు ప్రసంగిస్తూ కేరళమూ రాష్ట్రానికు సంబంధించిన ఆహారము, వ్యవసాయమూ, ఆరోగ్యమూ మొదలైన విషయాలూ, శాంతిభద్రతలకు సంబంధించిన సాధారణ విషయాలు పార్లమెంటులో తరుచుగా చర్చకు తీసుకొనబడి రాబడుతున్నవనిలన్నారు. "కేంద్రం బాధ్యతలు, అధికారాలు ఫలానా ఫలాన్య రాష్ట్రాల అధికారాలు, బాధ్యతలు ఫలానా, ఫలానా అని స్పష్టంగా నిర్వచించకడక పోవడంవల్ల రాష్ట్రాలకు సంబంధించిన విషయాలను పార్లమెంటులో చర్చకు తీసుకొని రావడం జరుగుతున్నది. ఈ విషయాలు చర్చకు పార్లమెంటు తగిన వేదికకాదని అంగీకరించడినప్పుడు సభ్యులు విరివిగా శాసనాలకి లోనవుతున్నారు. ఒక ప్రభుత్వంపై ఆరోపణలు జరిగినప్పుడు ఆవిషయంలో తమతప్పేమీలేదని ఆ ప్రభుత్వం వెల్పేటప్పుడు ఇతర ప్రభుత్వాలపైతోనే ధోరణిగా ప్రవర్తిస్తున్నది. కొన్నివిషయాలలో తమబాధ్యతలను, అధికారాలను నిర్వచిస్తూ ఒక మెమొరాండం సమర్పించాలని నేను యూనియన్ మంత్రులకు ప్రార్థించాను. ఈ విషయంపై నేనువివిధ వర్గాల నాయకులతోను, ప్రభుత్వ ప్రతినిధులతోనూ చర్చించి ఆ విషయాల్లో కేంద్రప్రభుత్వ బాధ్యత ఎంతో నిర్ణయించ దలుస్తున్నాను" అని స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు అన్నారు.

ప్రభుత్వ శాఖలచే చేనేత వస్త్రాల కొనుగోలు

హైదరాబాద్, అక్టోబర్ 7

ప్రభుత్వ శాఖలు చేనేత వస్త్రాలను కొనే సందర్భంలో యిచ్చిన మినహాయింపులు యావదాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 29-5-58 నుండి ఒక సంవత్సరకాలం వర్తించునట్లుగా ప్రభుత్వం ఉత్తరువులు యిచ్చినది.

ఆంధ్రప్రదేశ్

చిట్ పెండరు నోటీసు

అమ్మం జిల్లాలో కల్లూరువద్దనుండి ఖమ్మానవలం రోడ్డులో ఎల్లందు బంగ్లాన్ వరకు మై 1 నుండి 12 వరకు నల్లకప్పువేయుటకై తి. 4-11-58 మధ్యాహ్నం 2 గంటల వరకు వరంగల్లులోని వరంగల్లు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారివే, వారి ఆఫీసులో, నిర్ణీత ఫారములలో సీలు చేయబడిన పెండర్లు స్వీకరించబడును.

తి. 25-10-58 నుండి 3-11-58 వరకు ఆఫీసు పనిచేయు వేళలలో పదరు సూపరింటెండింగ్ ఇంజనీరుగారి కార్యాలయములో దరఖాస్తుచేసి పెండరు పత్రములు పొందవచ్చును. దరఖాస్తుతో పాటు-1-టి. చెల్లింపులు-భారత దేశంలో రొఖ్ఖంచెల్లింపులుఅనే మేజర్ హెడ్ క్రింద-2-"iii-ఇతర చెల్లింపులు-పబ్లిక్ వర్క్సు చెల్లింపులు"-అనే మైనర్ హెడ్ క్రింద ఖమ్మం పి. డబ్ల్యు. డి. [illegible] అండ్ బి. డివిజనల్ ఇంజనీరుపేర అమ్మకం పన్నుతో సహా రు. 18-28 లు పెండరు పత్రముల చెల్లింపు జమకట్టిన చలానా జతపరచవలెను. ఈ సొమ్ము ముదరా ఇవ్వబడదు. ప్రతి పెండరుతో పాటు రు. 3718 లు బయానా ధనం క్రింద జమకట్టవలెను, దీనిని 1. మేజర్ హెడ్ "పి. డిపాజిట్లు, అడ్వాన్సులు మరియు పి. డబ్లీలేని డిపాజిట్లు", 2. మైనర్ హెడ్-సివిల్ మరియు క్రిమినల్ కోర్టుల డిపాజిట్లు-బయానా ధనం డిపాజిట్లు" అనే పద్దు క్రింద జమకట్టవలెను.

అదేరోజు మధ్యాహ్నం 2-15 గంటలకు పెండర్లు తెరువబడును పరిపూర్తి చేయవలసిన కాలపరిమితి 12 నెలలు

సం. పి. చందర్ రావు

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. వరంగల్లు సర్కిల్

నేడే చూడండి! నేడే చూడండి!!

వినోద ప్రొడక్షన్స్‌వారి

❋ మహాదేవి ❋

శాంతి, ఎమ్.ఎన్. రాజం, చంద్రబాబు

రాహత్—హైదరాబాద్ భారత్—ఫోనగిరి

ఆటల సమయాలు: 6-00, 9-30

(Cima) — పూర్ణా రిలీజ్ —

విజయవంతమైన 10వ సంయుక్త వారం!

పుష్ప పిక్చర్స్ వారి

ఘర్ సంసార్

బర్గిస్, జలరాజ్ సాహని, రాజేంద్రకుమార్, మన్మీ, కుమ్‌కుమ్, జానీవాకర్ మ

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 6-15, 9-30

(Trupix) — విజయ రిలీజ్ —

విజయవంతమైన 8వ వారం!

దేశంలోని 800 పుణ్యస్థలాలను ఈ చిత్రంలో బ్రహ్మాండమైన గేవాకలర్‌లో చూడండి

ఆదర్శలోక్ సమర్పించు

తీర్థయాత్ర

తారాగణం: మహిపాల్, జైమాల, హీరాలాల్

దర్శకుడు: ఆదర్శ్ సంగీతం: సురేష్, తల్వార్

ప్యాలెస్ హైదరాబాద్ (Trupix) రేపటి నుంచి మినర్వా సికిందరాబాద్

—ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్—

కడపలో కుంభవృష్టి:

500 గుడిసెలు ధ్వంసం

కడప, అక్టోబర్ 8

కడపలో ఇటీవల ఎన్నడూ కనీవినీ ఎరుగనంతటి కుంభవృష్టి కురిసిన కారణంగా 500 గుడిసెలు కూలిపోయి సుమారు 6,000 మంది ప్రజలు నిర్వాసితులైనారు

అక్టోబర్ 6వ తేదీ మధ్య రాత్రి నుంచి ప్రారంభమై ఈ రోజు ఉదయం వరకు కురిసిన ఈ వర్షం ఫలితంగా కడప పట్టణం పశ్చిమభాగం అంతా ఇప్పుడు కడుములోతు నీరులో మునిగి ఉన్నది. 1938 తర్వాత ఇంత పెద్దవర్షం మరెన్నడూ కురవలేదు.

కోడూరు, పుల్లంపేట గ్రామాల వద్ద రైల్వేలైను కొట్టుకొని పోయినది. కొండాపురం వంతెన దెబ్బతిన్నది.

ఈ రోజు ఉదయం నుంచి వర్షం ఆగిపోయినది.

మీర్జా ప్రకటన వివరాలు

(1వ పేజీ తరువాయి)

పోలేదు; అయితే వారు స్వల్ప సంఖ్యలో ఉండటం వల్ల దేశవ్యవహారాలలో కల్గజేసుకొనే అవకాశం వారికి లభించలేదు."

అధమాధమమైన నియంతృత్వం

"నీచాతి నీచమైన ఈ చర్యలన్నీ కలిసి నియంతృత్వానికి దారితీశాయి. మామూలు నియంతృత్వం కాదు, అధమాధమమైన నియంతృత్వం ప్రజల పాట్టకొట్టి రాజకీయ జూదర్లు, దోపిడిగాండ్రు బాగా వృద్ధిలోకి వచ్చారు. బాగాదబ్బు గడుకున్నారు."

తిండిలేక ప్రజలు బాధ పడుతుంటే పదవులకై కొట్లాట

తనంతట తాను ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ ఆహార సమస్యను పరిష్కరించటానికి ఎట్టి తీవ్ర యత్నాలు కాని జరుగలేదని మీర్జా అన్నారు. వ్యవసాయదార్లను వారితోపాటు రైతాంగ్యా పరిపాలనాన్ని రాజకీయ యజ్ఞానికి సమిధులుగా ఉపయోగించటం వల్ల అధికారాలోత్పత్తికి నిర్దిష్టమైన చర్యలేమీ గైకొనబడలేదని కూడా ఆయన అన్నారు.

అత్యవసర వస్తువులను దొంగతనంగా ఇతర ప్రాంతాలకు ఎత్తుకు వెళ్ళి అమ్ముకోవటంవల్ల కొరతపర్వది తత్ఫలితంగా వాటి ధరలు పెరిగిపోయి తూర్పు పాకిస్తాన్ ప్రజలు ఎన్నో అవస్థలుపడ్డారని ఆయన అన్నారు.

రక్తపాతాన్ని గూర్చి పెడబొబ్బలు

అధ్యక్షుడు మీర్జా ఇంకా ఇలా అన్నారు:

"మన రాజకీయవేత్తలలో కొందరు ఇటీవల రక్తపాతాన్ని విప్లవాన్ని గూర్చి నూట్లాడటం ప్రారంభించారు. వారిలో మరొక రకానికి చెందిన రాజకీయ జూదర్లు ఇతర దేశాల భాగస్వామ్యకు వెళ్ళివారితో ప్రత్యక్షసంబంధాలు పెట్టుకోవటానికి ప్రయత్నించటం మంచిదని కూడా ఆలోచిస్తున్నారు. ఇంతకంటె దేశద్రోహకరమైన విషయం మరొకటి ఉండదు.

"తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీలో ఇటీవల జరిగిన సిగ్గుమాలిన సంఘటనలు అందరికీ తెలిసినవే, అవిభక్త బెంగాల్‌లో అటువంటి సంఘటనలు తరుచు జరుగుతూ ఉండేవని నాతో కొందరు అన్నారు. వెనక జరిగినా, జరక్క పోయినా నాగరికులైనవారు పనిచేయవలసిన పద్ధతి అది మట్టుకదాదు."

ఎన్నికలవల్ల ప్రయోజనం లేదు

ప్రస్తుత పరిస్థితిని ఎన్నికలు చక్కదిద్దగలవని కూడా మీర్జా భావించటం లేదు. "చంద్రలోకం నుంచి మనుష్యుల్ని మనం తెప్పించలేం" అన్నారు ఆయన.

ఎన్నికలను గూర్చి శ్రీ మీర్జా ఇలా అన్నారు:

"ప్రభుత్వం ఎంత ప్రయత్నించినప్పటికీ- పదవులకై కొట్లాట, దానికోసం ఒక పార్టీనుంచి మరొక పార్టీకి దూకులాట- వాటిజట్టి చూస్తే ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయనిగాని, సక్రమంగా జరుగుతాయని గాని ఎంత మాత్రం నాకు నమ్మకం లేదు. మన కష్టాలను అవి గట్టెక్కించలేవు. పైపెచ్చు అదనంగా మరికొన్ని కష్టాలు సంభవించి చివరకు అవి రక్తపాతానికి దారితీయవచ్చు"

ఇటీవల జరిగిన కరాచీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల విషయాన్ని వస్తావించి ఎన్నికలలో మాటికి ఎగిరిపడిపోటర్లు మాతమే పాల్గొన్నారని, పైగా వచ్చిన ఓట్లలో నూటికి 50 వంతులు దొంగఓట్లనీ అన్నారు శ్రీ మీర్జా.

విదేశాంగ విధానం చిత్రవధ

పాకిస్తాన్ విదేశాంగ విధానాన్ని ప్రస్తావించి తరుచు దానిని దానికి బాధ్యులైన వారే తెలివి తక్కువగా, బాధ్యతా రహితంగా విమర్శించటం జరుగుతున్నదని శ్రీ మీర్జా అన్నారు ఇది కేవలం దేశంమీద ప్రేమకొద్దీ కాదు తమ స్వప్రయోజనాలకోసం జరుగుతున్నదని ఆయన అన్నారు.

"అన్ని దేశాలతో స్నేహ సంబంధాలు పెట్టుకోవాలని మనం కోరుతున్నాం. కాని రాజకీయాలతో జూదం ఆడే స్వప్రయోజన పరులు చైనా, రష్యా, సమైక్య అరబ్ రిపబ్లిక్ మొదలైన దేశాలకీ, మనకీ మధ్య వైచీలు సృష్టించి, దురభిప్రాయాలను రేచ్చగొట్టటానికి శక్తికొద్దీ కృషి చేస్తున్నారు ఇక ఇండియా విషయం సరేసరి. దానిపై యుద్ధాన్ని ప్రకటించాలని అంటున్నారు. యుద్ధరంగం దరిదాపుల్లోకి వెళ్ళలేమని తెలిసికూడా వారు ఆవిధంగా పెడబొబ్బలు పెడుతున్నారు."

"విదేశాంగ విధానం విషయంలో పాకిస్తాన్‌లో జరుగుతున్నట్టు ప్రపంచంలోని మరేదేశంలోను రాజకీయ పార్టీలు ఈ విధంగా ప్రవర్తించడం జరగదు. దేశ మూలంగా ఏర్పడిన గందరగోళాన్ని నివృత్తి చేయటానికాగాను ఎప్పటివలెనే మన దేశ శేమానికి, ప్రయోజనాలకు తగినవిధానాన్ని అనుసరిస్తామని, విదేశాలవారితో జరిగిన అన్ని ఒప్పందాలను గౌరవిస్తామని, శాంతిని కోరే దేశంగా ప్రస్తుత కల్లోల ప్రపంచాన్ని యుద్ధ ప్రమాదం నుంచి తప్పించటంలో యథోచిత పాత్ర నిర్వహిస్తామని ఈ సందర్భంలో విస్పష్టంగా తిరిగి మరొకసారి ప్రకటిస్తున్నాను"

రాజ్యాంగం రద్దు

పాకిస్తాన్ రాజ్యాంగం విషయాన్ని ప్రస్తావించి (1956 మార్చి 23 వ తేదీనుంచి అది అమలులోకి వచ్చినది.) అది ఆచరణ సాధ్యమైనది కాదని అన్నారు శ్రీ మీర్జా. అందులో ఒకటి రెండు సమస్యలు పరిష్కరించటానికి అవకాశాలు చాలా ఉన్నాయనీ, మౌలికమైన ఆ దోషాన్ని తొలగించకపోయినట్లయితే పాకిస్తాన్ ముక్కలుముక్కలుగా చీలిపోగలదని ఆయన అన్నారు.

"దానిని చక్కదిద్దటానికి ముందు దేశంలో నిలకడ ఏర్పడాలి, శాంతియుతమైన విప్లవం రావాలి, తర్వాత అప్పుడు దేశభక్తులందర్నీ పిలిపించి రాజకీయ రంగంలో 'మనం' ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, ముస్లిమ్ జాతికి, తగినట్టుగా ఒక రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యత వారికి అప్పగించాలని నా ఆలోచన. రాజ్యాంగం సిద్ధమైన తర్వాత, సరియైనసమయంచూసి ప్రజల నిర్ణయానికి (రిఫరెండమ్) అప్పగించి పెట్టబడగలదు.

"ఎంతో ఆందోళనతో, దీర్ఘంగా ఆలోచించిన మీదట విచారకరమైన ఈ నిర్ణయానికి వచ్చాను పాకిస్తాన్ పూర్తిగా ముక్కముక్కలైపోకుండా ప్రస్తుత ప్రమాదం నుంచి దానిని తప్పించటానికి అవసరమైన చర్యలు తీసుకొనక పోయినట్లయితే నా విధిని నేను నిర్వహించిన వాడినికానని భావించాను.

"కాబట్టి ఈ దిగువ పేర్కొనబడిన చర్యలను గైకొనటానికి నిశ్చయించాను:

(1) 1956 మార్చి 23 వ తేదీనాటి రాజ్యాంగాన్ని రద్దుచేయటం.

(2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వెంటనే బర్తరఫ్ చేయటం.

(3) జాతీయ పార్లమెంటును, రాష్ట్రశాసన సభలను రద్దుచేయటం

(4) అన్ని రాజకీయ పార్టీలను నిషేధించటం.

(5) ప్రత్యామ్నాయంగా తగిన ఏర్పాట్లు జరిగేవరకు పాకిస్తాన్‌ను సైనిక పరిపాలన క్రింద ఉంచటం.

పై నిర్ణయాలను పురస్కరించుకొని పాకిస్తాన్ సర్వసేనాధిపతి జనరల్ మహమ్మద్ అయూబ్-ఖాన్‌ను ప్రధాన సైనిక పరిపాలకుడుగా నియమించి పాకిస్తాన్ సైనిక దళాలన్నిటినీ అతని అధీనంలో ఉంచుతున్నాను."

పాక్ పరిస్థితిపై వ్యాఖ్యానాలు

(1వ పేజీ తరువాయి)

పాకిస్తాన్ పరిస్థితి గురించిన చర్చే విస్తున్నది.

అంతర్జాతీయ దర్యాది ప్రతి రోజు విలేకరులతో ముచ్చటిస్తూ వారిచుంచి ఆదేశాలు వచ్చేవరకు సమావేశాలలో పాల్గొంటున్న పాకిస్తాన్ ఆర్థిక మంత్రి హోదాలో మారేమీ ఉండదని తెలిపారు.

పాక్ ఆర్థిక మంత్రి భవితవ్యం?

పాకిస్తాన్ ప్రతినిధి వర్గం నాయకుడుగా మీ స్థానమేమిటని అమ్జద్ అలీని ప్రశ్నించగా ఆయన అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు గవర్నర్‌గా తనను నియమించారంటే తాను పాకిస్తాన్ ఆర్థిక మంత్రి అయినందుకు కాక తన వ్యక్తిగత హోదాను బట్టి అలా నియమించటం జరిగిందని, అందుచేత తన స్థానంలో మార్పేమీ ఉండబోదని ఆయన అన్నారు తాను 1949నుంచి ఈ పదవిలో గవర్నర్‌గా ఉంటున్నానని, 1955 లో కాని తాను ఆర్థిక మంత్రి కాలేదని కూడా ఆయన అన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వ్యాఖ్యానం

మద్రాసు, అక్టోబర్ 8

పాకిస్తాన్ రాజ్యాంగాన్ని రద్దు చేస్తూ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా చేసిన ప్రకటన అదేశంలో ఉన్న భయంకరమైన పరిస్థితులను చిత్రిస్తున్నదనీ బహుశా అదంతా నిజమే కావచ్చునని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌కుమార్ ఘోష్ నేడిక్కడ అన్నారు.

'కాని, పరిస్థితులు ఈ విధంగా మారటానికి చాలా పరకు అధ్యక్షుడు మిర్జాయే బాధ్యుడు' అని ఆయన అన్నారు.

"ఇప్పుడు ఆ పరిస్థితులను ఉపయోగించుకొని తన వ్యక్తిగత నియంతృత్వాన్ని స్థాపించటానికి" ఆయన ప్రయత్నిస్తున్నాడని కూడా శ్రీ ఘోష్ అన్నారు.

దేశాన్ని మూడు ప్రాంతాలుగా విభజన

కరాచీ, అక్టోబర్ 8

జనరల్ మహమ్మద్ అయూబ్‌ఖాన్ ఈ రోజున ప్రభుత్వ కార్యదర్శులతో సమావేశమయి వివిధ పరిపాలనా వ్యవహారాల గురించి చర్చలు జరిపారని పాకిస్తాన్ రేడియో ఈ రోజు సాయంకాలం 6 గంటలకు ఒక ప్రకటనచేసింది. ప్రధాన సైన్యాధిపతి పరిపాలనా యంత్రాంగంలో రెండు శాఖలు ఉండాలని నిర్ణయించబడింది. ఒకటి సైనిక శాఖ. రెండవది సామాన్య పరిపాలనా శాఖ. పరిపాలనా నిర్వహణ సివిల్ శాఖలను వీలైనంత వరకు ఉపయోగించు కోవటం జరుగుతుందట.

జనరల్ అయూబ్‌ఖాన్ పాకిస్తాన్‌ను మూడు భాగాలుగా విభజించి ముగ్గురు సైనిక పరిపాలకులను నియమించారు. పశ్చిమపాకిస్తాన్ పరిపాలకుడుగా లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ ఆజంఖాన్, సింధు, బలూచిస్తాన్ నిడుల మధ్య ప్రాంతానికి పరిపాలకుడుగా మేజర్ జనరల్ సర్ ఫరాజ్ ఖాన్ నియమించబడ్డారు శ్రీ సర్ ఫరాజ్ ఖాన్ రావల్పిండిలో ఉండి పరిపాలన సాగిస్తారు.

తూర్పు పాకిస్తాన్‌కు పరిపాలకుడుగా మేజర్ జనరల్ ఖుదామాఖాన్ నియమించబడినారు.

ఉపాధ్యాయులకు అంతిమ హెచ్చరిక

పరిపాలకుడుగా నియమించబడిన వెంటనే శ్రీ సర్ ఫరాజ్‌ఖాన్ రావల్పిండిలో ప్రస్తుతం సమ్మె చేస్తున్న ఉపాధ్యాయులందరూ మూడు రోజులలో డ్యూటీలో చేరాలని, లేనిపక్షంలో వారిపై తగు విధమైన చర్యతీసుకోబడుతుందని ఉత్తర్వు జారీచేశాను.

సైనిక సేనాధికారి తొలి ఉత్తర్వు

పాకిస్తాన్ సర్వసేనాధిపతి ప్రధాన సైనిక శాసనాధికారి అయిన జనరల్ అయూబ్‌ఖాన్ ఈరోజున ఒక ఉత్తర్వు జారీచేస్తూ సైనికశాసనం నిబంధనలను, ఉత్తర్వులను తనకు ఎలా వీలైతే అలా జారీచేస్తానని, బాటించనివారు సైనిక శాసనం ప్రకారం ఆ నిబంధనలలో పేర్కొన బడిన శిక్షలను పొందవలసి ఉంటుందని ప్రకటించారు.

ఈ నిబంధనల ప్రకారం సైనిక శాసనాలను ఉల్లంఘించిన వారిపై, ఇతర సాధారణ శాసనాలను ఉల్లంఘించిన వారిపైన కూడా విచారణ జరిపి శిక్షలు విధించటానికి సైనిక కోర్టులు స్థాపించ బడవచ్చునని కూడా ఆయన ప్రకటించారు.

Printed and Published by
Srimati Seeta Yudhvir at
VIR MILAP PRESS
Mukarram Jahi Road,
Hyderabad,
Editor:
K. S. Subrahmanyam

బొంబాయి రాష్ట్రం విభజనకు పెద్ద పెట్టున ఉద్యమం

మహాగుజరాత్ జనతా పరిషత్ నిర్ణయం

అహమ్మదాబాద్, అక్టోబర్ 7

ద్విభాషా రాష్ట్ర వ్యతిరేకోద్యమాన్ని పెద్దపెట్టున నిర్వహించటానికిగాను 3 నెలలలో స్వాధీనపరచుకోవటానికిగాను మహాగుజరాత్ జనతా పరిషత్ కేంద్ర కార్యవర్గం జిల్లా శాఖలను ఆదేశించినది.

కేంద్ర కార్యవర్గం రెండు రోజుల నుంచి జరుపుతున్న సమావేశం నేడు ముగిసినది. పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ సమావేశాలకు అధ్యక్షత వహించారు. ఎగువ సభ సభ్యుడు శ్రీ దినకర్ మెహతా, గుజరాత్ కమ్యూనిస్టు వాయకుడు, పార్లమెంట్ సభ్యుడు, పరిషత్ ఉపాధ్యక్షుడు ఐ. శ్రీ దయాభాయ్ పటేల్, పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ హరిహర్ సంఘోల్జాగార్లు కూడా సమావేశానికి హాజరైనారు.

బొంబాయి రాష్ట్రాన్ని విభజించి మహాగుజరాత్ ఏర్పడ వలసిన సమయం కోరెక్కడ అని ఆ పక్షం వైఖరిదృష్ట్యా పెద్దపెట్టున ఉద్యమం లేవదీయవలసి వచ్చినందున కొత్త సభ్యులను చేర్చవలసిన పరిస్థితులను సేకరించాలని ఒక తీర్మానం ద్వారా కార్యవర్గం జిల్లా శాఖలను ఆదేశించినది. ద్విభాషా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల వారికి జరిగిన అన్యాయాలను గూర్చి విచారించాలని కూడా ఆ తీర్మానంలో జిల్లా శాఖలకు ఆదేశించబడినది.

స్మారక చిహ్నాల సత్యాగ్రహం సందర్భంగా పోలీసులు జరిపిన అత్యాచారాలను గూర్చి విచారణ జరిపించనందుకు సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించినది.

తైపే, అక్టోబరు 8

క్విమోయ్‌కి కమచూపు మేరలో ఎక్కడా అమెరికన్ యుద్ధ నౌకలు కనిపించలేదని నేడిక్కడ అధికార వర్గాల వారు వెల్లడించారు.

పశ్చిమ జర్మనీ నాయకులతో మాక్మిలన్ చర్చలు

బోన్, అక్టోబర్ 8

బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ పశ్చిమ జర్మనీ ప్రభుత్వ నాయకులతో సంభాషణలు జరపటానికిగాను శనివారం వచ్చారు.

శ్రీ మాక్మిలన్ వెంట విదేశ వ్యవహారాల సెక్రటరీ మంత్రి శ్రీ సెల్విన్ లాయ్డ్ కూడా వచ్చారు.

నేడు ఒక్క రోజే!

2-30 గంటలకు మ్యాట్నీలో

త్యాగయ్య

(పరిశ్రమ కాపీ)

త్యాగయ్య, అయత్న

ప్రి భాత్—హైదరాబాద్

(A.A)



ఉషా కుట్టు మెషీన్

పూర్తిగా ప్రత్యేకం చెల్లించిగాని లేక వాయిదాల పద్ధతిని గాని కొనుక్కోవచ్చును

ఆకర్షణీయమైన, సులభమైన కొత్త వాయిదా పద్ధతి పరకులు ప్రత్యేక పెట్టబడినవి

తయారు చేయువారు: ది మై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా

డిస్ట్రిబ్యూటర్లు:

నాథూలాల్ జీ

గన్ ఫౌండ్రీ హైదరాబాద్ (A.A) (ఫోన్: 5118)

సికింద్రాబాద్ (ఫోన్: 6415)

మహాత్మాగాంధీ రోడ్ సికింద్రాబాద్

విజయవంతమైన 14వ సంయుక్త వారం!

శ్రీ ప్రొడక్షన్స్ వారి

మంచిమనసుకు మంచిరోజులు

ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ

సాగర్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్ మార్కండేయ వరంగల్

రామా కొత్తగూడెం హనుమాన్ రాయచూర్

(Cima) — రాజశ్రీ రిలీజ్ —

రేపు 2-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!



అనుపమ చిత్రం..

అత్తా ఒకింటి కోడలే!..

నిర్మాత • దర్శకుడు • తిలక్

పూర్ణా రిలీజ్

ANUPAMA

తారాగణం: జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్ళు, గిరిజ, హేమలత, ప్రమీల, సూర్యకాంతం, చదలవాడ

సాగర్ హైదరాబాద్ చిత్ర సికిందరాబాద్ రాజరాజేశ్వరి వరంగల్

రేపు 3 ఆటలు: 2-30, 6-30, 9-30

(CIMA)